ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

గురువారం 10, ఏప్రిల్ 2025 | 16 పేజీలు



# మనోహరం ... రామయ్య జలవిహారం

-వైభవంగా తెప్పోత్సవం, దొంగలదోపోత్సవం
-దర్శించి తరించిన భక్తజనం

భద్రాచలం, ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి జలవిహారం మనోహరంగా జరిగింది. మార్చి 30వ తేదీ నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభమైన వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్స వాలలో భాగంగా బుధవారం శ్రీస్వామి వారి తెప్పోత్సం,

2వ పేజీలో...

కొత్తగూడెం,ప్రభాతవార్త: ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్‌లతో యువత చిత్తవుతోంది. ఐపీఎల్ మ్యాచ్‌ల ప్రారంభమైనప్పటి నుంచి యువకులు బెట్టింగ్‌లో మునిగిపోయారు. బెట్టింగ్ రాయుళ్లు బిజీగా మారారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో క్రికెట్ బెట్టింగ్ జోరుగా కొనసాగుతున్నట్లు సమాచారం. యువకులే కాకుండా పెద్ద వ్యాపారులు సైతం బెట్టింగ్‌లపై ఆసక్తి కనపరుస్తున్నట్లు వినికిడి. ఎప్పటికప్పుడు ఏ టీం బాగా ఆడుతోంది... ఈ రోజు ఏది గెలుస్తుందంటూ వారికి తెలిసిన వారిని ఆరా తీయడంతో పాటు నెట్‌లో డౌన్‌లోడ్ చేసుకుంటూ పందెం కాస్తున్నారు. రెండు టీంల మధ్య టాస్ పడినప్పటి నుంచి బెట్టింగ్‌లు కాస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా బంటి, బంటికి... ఆటగాళ్ల మీద పందెం జరుగుతోంది. ఈ బెట్టింగ్‌లు సుమారు రూ.1000 నుంచి రూ.లక్ష వరకు మ్యాచ్ తీరునుబట్టి పెడుతున్నట్లు వినికిడి. దీంతో మ్యాచ్‌లలో ఓడినవారు ఆర్థికంగా దెబ్బతిని మానసికంగా కుంగిపోతున్నారు. ముఖ్యంగా ఈజీ మనీకి అలవాటు పడిన యువత ఈ తరహా జల్సాలకు బానిసలుగా మారుతున్నారని పలువురు చెప్తున్నారు.



# కాయ్ రాజా.. కాయ్

## జోరుగా ఐపీఎల్ బెట్టింగ్‌లు

చేతుల మారుతున్న లక్షలు
బడా వ్యాపారులు సైతం పందేలు
చిత్తవుతున్న యువత

2వ పేజీలో...

- అంతా ఫోన్లలోనే...

పట్టణంలోని పలు పేరు మోసిన అడ్డాల్లో జోరుగా బెట్టింగ్ జరుగుతోందని సమాచారం. చాలా వరకు ఈ బెట్టింగ్‌లు అంతా ఫోన్లలోనే జరుగుతున్నాయి. యువత అంతా ఒక చోట అడ్డా ఏర్పాటు చేసుకొని ఇంకొంతమంది ఇళ్లలో,చ వ్యాపార కేంద్రాల్లో, లాడ్జీలలో

# కొత్త గ్రాంట్‌లో పాత బిల్లులు నొక్కేస్తారా?

షట్టర్‌ల బాగుచేత మంజూరు సంగతేంది
రూ.1.48కోట్లు ఏ ఖాతాలో డ్రా చేస్తారు
రింగ్‌బండ్ వర్కార్డర్ ఇచ్చారా లేదా
కాంట్రాక్టర్ నలిగిపోతున్నాడట
ఈ ఖర్చులన్నీ నాయక్ ఖాతాలో కలపరు కదా
గతంలో చేసినట్లు చెబుతున్న మరమ్మతులేవి
పెదవాగులో అంతా గందరగోళమే
సిబ్బంది కొరత తీర్చాలంటూ డిమాండ్లు

అశ్వారావుపేట-ప్రభాతవార్త
వరదల్లో గల్లంతైన పెదవాగు ప్రాజెక్ట్ వర్తమానం అలానే భవిష్యత్తు కి సంబంధించి అనేక సందేహాలు రైతుల మెదళ్ళని తొలిచేస్తున్నాయి. మాజీ మంత్రి జలగం ప్రసాదరావు చొరవతో.,దీని పునరుద్ధరణకు జాతీయ ఎస్‌టి కమీషన్ కదిలి అందలి ఓ సభ్యుడు జటోత్ హుస్సే న్ నాయక్ ఆధ్వర్యంలోని ఓ ఉన్నత స్థాయి టీం ఈమధ్యన ఈ రిజర్వాయర్ దుస్థితిని స్వయంగా పరిశీలించిన విషయం మళ్ళీ చెప్పక్కర్లేదు. ఇక్కడ అత్యధికంగా గిరిజన రైతులే లబ్ధిదారులుగా ఉన న్నందున "కమీషన్‌కి జ్యూరిడిక్షన్" వచ్చింది. సరే దీన్ని కాసేపలా ఉంచితే., ఈ సందర్శనానంతరం గరిష్ఠంగా రూ.17 కోట్ల మరమ్మతు నిధులు మంజూరౌతున్నట్లు ప్రభాతవార్త మొన్న వెల్లడించిన విషయం విదితమే. ఐతే ఈ నిధులను విధిగా తాజా మరమ్మతులకు మాత్రమే వినియోగించాలని, దీనిపై ఇప్పటికే గతంలో చూపిన పనికిమాలిన ఖర్చులను ఈ ఖాతాకు కలపరాదని ఓ మాజీ మంత్రి ప్రభాతవార్తతో మాట్లాడుతూ డిమాండ్ చేశారు. ఇది చాలా ప్రధానాంశమనే చెప్పాలి. ఆయనకు ఆ అనుమానం ఎందుకు వచ్చిందో, అందుకు ఆయనవద్దున్న ఆధారాలేంటో మనం అడగనూ లేదు ఆయన చెప్పనూ లేదు గానీ.,ఒకవేళ నిజమైతే మాత్రం

2 లో..



# సింగరేణి క్వార్టర్స్‌లో దొంగల బీభత్సం

ఆరు ఇళ్లల్లో 80 తులాల బంగారం 50 తులాలు వెండి చోరీ
రెండు లక్షల నగదు దోచుకున్న దొంగలు
డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం తనిఖీలు...ఫింగర్ ప్రింట్స్ సేకరణ
ఇళ్లనుపరిశీలించిన ఏసీపీ రఘు

సత్తుపల్లి ఏప్రిల్ 9
ప్రభాతవార్త
తాళాలేసుకొని ఊరెళ్ళిన వారిఇళ్లనుటార్గెట్ చేసుకొని గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు పగలగొట్టి ఇళ్లల్లో ఉన్న బీరువాలను సైతం పగలగొట్టి అందులో ఉన్న బంగారు నగలు వెండి వస్తువులు తోపాటు నగదు ధోసుకెళ్లి నా సంఘటన సత్తుపల్లి పట్టణంలోని



సింగరేణి పివిఎన్ క్వార్టర్స్ లో మంగళవారం రాత్రి జరిగింది. గుర్తుతెలియని దొంగలు దోచుకున్న ఇళ్లలో 80 తులాలు బంగారం,50 తులాలు వెండి, రెండు

2వ పేజీలో...



## కాయ్ రాజా.. కాయ్...

**(మొదటి పేజీ తరువాయి..)**

కుర్నోని బెట్టింగ్ దందా కొనసాగిస్తున్నారు. ఇప్పటి వరకు ఐపీఎస్ మ్యాచ్‌లు ప్రారంభమైన నాటి నుంచి పట్టణంలో జోరుగా బెట్టింగ్ రాయుళ్ళు రెచ్చిపోతున్నారు. మ్యాచ్‌లలో ఓడిపోయిన వారు బంగారంతో పాటు బైక్‌లను కుదవపెడుతూ ఒడ్డున పడుతున్నారు. అంతే కాకుండా ఓడిపోయిన వారు మ్యాచ్ గెలుపొందిన వారికి డబ్బులు ఇవ్వకపోవడంతో దాడులకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. మూడు నాలుగేళ్లగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ బెట్టింగ్ విపరీతంగా జరుగుతోంది. అప్పట్లో పోలీసులు పలుమార్లు కేసులు నమోదు చేసినప్పటికీ దందా యధేచ్ఛగా కొనసాగుతూనే ఉంది...

**- నియంత్రణ ఏది...**

ఐపీఎల్ బెట్టింగ్‌లపై నియంత్రణ లేకపోవడంతో పట్టణంలో జోరుగా బెట్టింగ్‌ల దందా కొనసాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తు న్నాయి. లక్షల రూపాయలతో బెట్టింగ్‌లు చేస్తూ యువత రోడ్డున పడుతున్నా అధికారులు స్పందించకపోవడం అన్యాయమని యువత తల్లి దండ్రులు వాపోతున్నారు. విస్తృతంగా విచారణ జరిపి బెట్టింగ్ జరుగుతున్న ప్రాంతాలపై, బెట్టిం గ్ రాయుళ్ళపై కఠిన చర్యలు తీసుకొని యువ తను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

**- బెట్టింగ్ లకు పాల్పడితే కఠిన చర్యలు : కేశవ ప్రసాద్ ఎస్ హెచ్ ఓ త్రీ టౌన్**

ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లపై యాప్స్ ల ద్వారా ఎవరైనా బెట్టింగ్ లకు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని శివ ప్రసాద్ హెచ్చరించారు. ప్రస్తుత కాలంలో బెట్టింగ్ యాప్స్ తో ఆన్లైన్ బెట్టింగులు పెట్టి లక్షల్లో డబ్బులు పోగొట్టుకొని అప్పుల పాలైన యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు చూస్తూనే ఉన్నామన్నారు అలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రధానంగా తమ పిల్లలు ఏమి చేస్తున్నారో విషయాన్ని ఎప్పటికప్పుడు గమనించాల్సిన పూర్తి బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. అవసరాలకు మించి వారికి డబ్బులు ఇవ్వకూడదని సూచించారు. సరదాగా మొదలైన బెట్టింగ్ వ్యసనంగా మారుతుందని అన్నారు. మండలంలో ఎక్కడైనా ఎవరైనా బెట్టింగ్లకు పాల్పడితే 100కు డయల్ చేయాలని లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మొబైల్ ఫోన్లో బెట్టింగ్ యాప్ ఉన్న, ఎలాంటి బెట్టింగ్ చర్యలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో బెట్టింగ్లకు పాల్పడే వారి సమాచారాన్ని అందించాలని, సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. సమాచారం అందించే వారికి పారితోషకం అందిస్తామని సీఐ తెలిపారు.




## మనోహరం ... రామయ్య జలవిహారం

**(మొదటి పేజీ తరువాయి..)**



దొంగలదోపోత్సవం వైభవంగా జరిగాయి. ఉదయం శ్రీస్వామి సన్నిధిలోని భద్రుని కోవెలలో అభిషేకం, ఛతుఃస్థానార్చన, సువర్ణ తులసి అర్చకనలు వైభవోపేతంగా జరిగాయి. కాగా సాయంత్రం ప్రత్యేక పూజల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో ఆశీనులను చేసి వేదమంత్రాలు,మంగళవాయిద్యాలు, భక్తుల జయ జయ ధ్వానాల నడుమ గోదావరి నది తీరం వద్దకు తీసుకుని వచ్చి ప్రత్యేక తెప్ప(పడవ)పై స్వామి వారిని ఆశీనులను చేసి తెప్పోత్సవ కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. స్వామి వారి జలవిహారాన్ని చూసిన భక్తజనులు తన్మయత్వంతో పులకరించి పోయారు. అనంతరం దేవస్థానానికి స్వామి వారిని తీసుకుని దొంగలదోపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దొంగలదోపోత్సవ ప్రత్యేకతను వెల్లడించారు. ఒక మహారాజు తన సిరిసంపదలను ప్రజలకు పంచిపెడుతూ సర్వం కోల్పోయి తన రాజ్య ప్రజల కొరకు దొంగల మారారని, మారువేషంలో ఉన్న శ్రీమన్నారాయణుడి కాలికి ఉన్న కడియాన్ని దొంగలించే క్రమంలో కాలును తాకగా విద్యావంతుడై, స్వామి వారి పరమ భక్తుడిగా మారిపోతాడని వెల్లడించారు. ఈ క్రతువును భక్తులు కన్నులారా తిలకించి పునీతులయ్యారు. అనంతరం స్వామి వారికి అశ్వావాహన సేవను నిర్వహించారు.

## కొత్త గ్రాంట్‌లో పాత బిల్లు నొక్కేస్తారా ?

**(మొదటి పేజీ తరువాయి..)**

దీన్ని "అవినీతిపారుదల శాఖగానే" అభివర్ణించాలి. ఇంతపెద్దమాట ఎందుకు అనాల్సి వస్తున్నదో దాన్నీ పరిశీలిద్దాం.

**గేట్ల మరమ్మతుకు మంజూరు ఉన్నదా లేదా ?**

ప్రాజెక్ట్ వరదల్లో నాశనమవడానికి ఓ ఆర్నెల్ల ముందు గెట్ల మరమ్మతుకోసమంటూ ఇరిగేషన్ విభాగం రూ.1.48 కోట్ల గ్రాంటుని తెచ్చినట్లు నాటకాలాడింది. నాటకాలనడానికి ఏమాత్రం సంకోచించక్కర్లేదు. ఎందుకంటే ఇది జరిగింది 2024 ప్రథమంలో. ఈ డబ్బుతో వీళ్ల ఇక్కడున్న మూడు క్రస్ట్ గేట్లకు చేయాల్సిందేమంటే., ఒకటి..కౌంటర్ వెయిట్ పుల్లీ ఎలైన్‌మెంట్, రెండు..వీల్‌ఎలైన్‌మెంట్ అండ్ గేర్‌బాక్స్ ఎలైన్‌మెంట్. దీంతోబాటు ఈఎం బ్రేక్ ఇవ్వాలి. సబ్జెక్టుకొరెక్షన్.. ఇవేమీ లేకుండా కేవలం "మూడింటి బాటమ్ ఎలిమెంట్లు" మాత్రమే చేసినట్లు అనధికారిక సమాచారం. అంటే మరమ్మతులకు రూ.1.48కోట్లు గ్రాంటు ఇచ్చామని చెప్పుకున్న నీటిపారుదల శాఖ వారు కాంట్రాక్టర్‌ని సమకూర్చుకుని వాళ్ళతో నాల్గు నెల్లపాటు పనులు చేయించినట్లు "షో" చేశారు కదా. మరి 80శాతానికి పైగా మరమ్మతులు ఎందుకు చేయలేదు ? అంతే కాదు ఏడాది దాటినా ఇప్పటిదాకా కనీసం చేసిన కాసింత పనికి కూడా ఆ కాంట్రాక్టర్‌కి బిల్లులు ఎందుకు ఇవ్వలేదు ? ఇదేమని అడిగితే "గవర్నమెంట్ దగ్గర డబ్బులేవండీ" అంటూ ఆర్నెక్కరాగం తీస్తున్నారు. చేతగానప్పుడు మూసుకుని కూరో చ్ఛవాలి గానీ ఇలా మోసాలు చేయడం సబబేనా. మీరు ఎవర్ని మభ్యపెడుతున్నారో తెలుస్తున్నదా. అన్నదాతని వంచిస్తున్నట్లే లెక్క. అంటే ఉత్తిత్తి గ్రాంటులు కాగితాలమీద చూపించి రైతుకి వెన్నుపోటు పొడుస్తారా. ఏమైనా అంటే ఆ మాత్రం బాటమ్ ఎలిమెంట్ భాగాన్ని బాగుచేయడం వల్లనే "జూలై-18" విపత్తులో రెండు గేట్లయినా తెరుచుకున్నాయని ఓ ఇంజనీర్ వ్యాఖ్యానించారు. అవి తెరుచుకోవడం వల్ల ఒరిగిందేంటి. ఒకేసారి లక్ష క్యూసెక్కుల వరద వచ్చిపడినందున స్ట్రక్చర్ మొత్తం ధ్వసమైందని జిల్లా కలెక్టరే జటోత్ హుస్సేన్ మీటింగ్‌లో సెలవిచ్చారు కదా. ఈ లెక్కన అవి తెరుచుకున్నా ఒకటే లేకున్నా ఒకటే కదా. ఇదంతా ఎందుకు చెబుతున్నామంటే., ఈ 2024 నాటి రూ.1.48 మంజూరు ఆరోజునుంచి ఈరోజు దాకా రాలేదు కాబట్టి..ఇప్పుడు జటోత్ హుస్సేన్ కృషితో రాబోతున్న రూ.17కోట్ల తాజా మంజూరునుంచి లాగేయరు కదా అనే అనుమానాన్ని ఆ మాజీ మంత్రి వ్యక్తం చేయడంలో అభ్యంతరం లేదుకదా. ఒకవేళ దాన్ని ఈ ఖర్చులో చూపితే మాత్రం మరమ్మతులకు డబ్బు ఎటూ చాలదు. పులిమీద పుట్రమాదిరి "రింగ్ గుదిబండ" ఉండనే ఉంది. దీనికోసం ఏకంగా రూ.3కోట్లు ఇచ్చామని నానా హంగామా చేశారు. అసలు వర్కార్డరే ఈనాటికీ లేదని ఓ సీనియర్ కాంగ్రెస్ లీడర్ పేర్కొన్నారు. అయినా ఈ ప్రక్రియ ద్వారా మాకు ఒరిగిందేమీ లేదని, అసలు కాలువలే సరిగా లేనప్పుడు దైవర్షన్ దండగని చాలామంది రైతులు పెదవి విరిచారు. కాబట్టి రిజర్వాయం "లోని నీటిని కాలువలకు మళ్ళించే ఆలోచన సత్ఫలితాలివ్వలేదని అంటున్నారు. మరి దీనికి రూ.3కోట్లు ఖర్చయితే ఐపోయింది. దీన్ని కూడా జటోత్‌హుస్సేన్ అక్కౌంటికి కలుపుతారా అనేది కూడా అనుమానంగా ఉంది. అదేమీ లేదని పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ ఇంజనీర్ ప్రభాతవార్త వద్ద వ్యాఖ్యానించారు. ఇదంతా కేవలం అపోహమాత్రమేనని కొట్టిపారేశారు.

# సింగరేణి క్వార్టర్స్‌లో దొంగల బీభత్సం

**(మొదటి పేజీ తరువాయి..)**

లక్షల రూపాయలు నగదు కొన్ని విలువైన వస్తువులు కూడా దొంగలు దోసుకెళ్లినట్లు సింగరేణి బాధితులు తెలిపారు. ఈ క్వార్టర్స్ లో సింగరేణిలో ఉద్యోగాలు చేస్తున్న 450 మందికి పైగా కుటుంబాలు నివసిస్తున్న ఈ ప్రదేశంలో గుర్తుతెలియని దొంగలు 8 ఇళ్లల్లో టార్గెట్ తీసుకొని తాళాలు పగలగొట్టి బీభత్సం సృష్టించిన తీరుని క్వార్టర్స్ లో నివసిస్తున్న సింగరేణిఉద్యోగులు సైతం తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. దొంగలు ప్రవేశించిన తీరు సీసీ కెమెరాలో నమోదైన దృశ్యాలు ప్రకారం ముఖాలకు మాస్కులు ధరించి గోడ పైనుంచి దూకి ఒకరి తర్వాత ఒకరు ఇళ్లలోకి ప్రవేశించినట్లుగా సీసీ పుటేజీల బట్టి తెలుస్తుంది. కార్మికులు ఎండనక వాననక నిత్యం కష్టపడుతూ పైసా పైసా సంపాదించుకొని కూడబెట్టుకున్నది ఒక్కసారిగా దొంగల పాలు అవటంతో సింగరేణి క్వార్టర్స్ లో కార్మిక కుటుంబాల్లో విషాదఛాయలు అలముకున్నాయి. దొంగలు దోసుకున్న బంగారాలు వెండి నగదు తిరిగి అంత సొత్తు ఎప్పుడు మేము సంపాదించుకోవాలని బాధిత



సింగరేణి ఉద్యోగులు దీనస్థితిలో ఉన్నారు. దొంగల బీభత్సం సృష్టించిన సింగరేణి క్వాటర్స్ ను కల్లూరు ఏసిపి అని సెట్ రఘు ఆధ్వర్యంలో ఎస్సై రఘు పోలీసులు బుధవారం ఇళ్లను దొంగతనం జరిగిన తీరును పరిశీలించి బాధితులను వివరాలను అడిగి సేకరించారు. ఖమ్మం నుంచి డాగ్ స్క్వాడ్ ఇల్లును పరిశీలించగా, క్లూస్ టీం బృందం ఫింగర్ ప్రింట్స్ సేకరించడం జరిగింది. దోపిడీకిగురైన ఆరు ఇల్లు.. సింగరేణి క్వార్టర్స్ లో నివాసం ఉంటున్న వారు ఇళ్లకు తాళాలు వేసి వెళ్లడంతో ఇదే అదునుగా భావించిన దొంగలు మంగళవారం రాత్రి జోరబడి తాళాలు బద్దలు కొట్టి 19వ బ్లాక్ రాజశేఖర్ ఇంట్లో 400 గ్రాములు బంగారం 100 గ్రాముల వెండి పదో బ్లాక్ లో సుకూర్ ఇంట్లో 60 గ్రాముల బంగారం లక్ష రూపాయలు నగదు ఎనిమిదో బ్లాక్ సుందర్ ఇంట్లో 100 గ్రాముల బంగారం మూడో బ్లాక్ పొట్టి కిరణ్ ఇంట్లో 60 గ్రాముల బంగారం 100 గ్రాముల వెండి రెండో బ్లాక్లో విజయ్ కుమార్ ఇంట్లో 20 గ్రాముల బంగారం 300 గ్రాముల వెండి మూడో బ్లాక్ రామస్వామి ఇంట్లో విలువైన వస్తువులు దొంగలు దొస్కెళ్లినట్లు బాధితులు తెలిపారు. అలాగే 20వ బ్లాకు ఆరవ బ్లాకు ఇంట్లో దొంగలు వెళ్లినప్పటికీ ఇక్కడ ఏమి దోసుకెల్లలేదని బాధిత సింగరేణి ఉద్యోగులు ద్వారా తెలిసింది. దొంగల్ని పట్టుకుంటాం...నాలుగు టీమ్లు ఏర్పాటు... ఏసిపి సత్తుపల్లి పట్టణ పరిధిలోని సింగరేణి క్వార్టర్స్ లో మంగళవారం రాత్రి తాళాలు బద్దలు కొట్టి ఇళ్లల్లో జొరబడి దొంగల బీభత్సం సృష్టించిన తీరును మధ్యప్రదేశ్ రాష్ట్ర గ్యాంగ్ గా అనుమానిస్తున్నట్లు కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు బుధవారం ప్రభాతవార్తకు చెప్పారు. ఇదే తరహా దోపిడీ ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లు లో జరిగిందని ఈ తరహా దోపిడీ అదే గ్యాంగ్ పని గా భావిస్తున్నామని వీరిని పట్టుకోవటానికి నాలుగు టీములని ఏర్పాటు చేశామని త్వరలో పట్టుకుని తీరుతామని ఏసిపి రఘు చెప్పారు.

## పోలీస్ శాఖకు విశేష సేవలందించిన జాగిలం యామి

**అధికార లాంచనాలతో అంతిమ వీడ్కోలు**

క్రైమ్ ఖమ్మం ఏప్రిల్ 9 ప్రభాతవార్త



జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ ఆదేశాల మేరకు గౌరవ వందనం చేశారు ,పోలీస్ శాఖలో తొమ్మిదేళ్లుగా విశేష సేవలు అందించిన ఒచిన పోలీసు జాగిలం యామి అనారోగ్యంతో బుధవారం మృతి చెందినది, ఖమ్మం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లంబాడార్ రెడ్ రివర్ సంతతికి చెందిన జాగిలం కు అధికార లాంచనాలతో అంతిమ వీడ్కోలు పలికారు, ఏ ఆర్ ఏసిపి,సుశీల్ సింగు నరసయ్య ఆధ్వర్యంలో హ్యాండ్లర్ సురేష్ తో కలిసి జాగిలంపై పుష్ప గుచ్చాలు వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా జాగిలం చేసిన సేవలు గుర్తు చేసుకుంటూ, వివిపీలు, సివిఐపీలు, సందర్శించినప్పుడు, సిపినర్ బాంబులు మందు పాత్రలు గుర్తించడంలో చాకచక్యంగా వ్యవహరించిందని పేర్కొన్నారు, 2016 సంవత్సరంలో యామి తనయుండ్లర్ సురేష్ పర్యవేక్షణలో ఎనిమిది నెలల పాటు ప్రత్యేకంగా ఐబిటిఏ శిక్షణ సెంటర్లో శిక్షణ పొందు మైనాబాదు నుండి ఖమ్మం జిల్లాకు తీసుకు వచ్చినట్లు నుంచి పనితీరుకు నిదర్శనంగా చెప్పుకున్నారు, ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ,కామరాజు ,శ్రీశైలం, సురేష్, అప్పలనాయుడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,

# నేరాలు-దారుణాలు

## అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి

- సమసమాజ నిర్మాణం కోసం పోరాడిన నేతలే నేటి తరానికి ఆదర్శం
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు భాగం హేమంతరావు
- ఘనంగా శేషగిరిరావు విగ్రహ ప్రతిష్ట, బందెల నర్సయ్య విగ్రహావిష్కరణ
- ఎరుపుమయమైన రుద్రంపూర్ కార్మిక ప్రాంత

రుద్రంపూర్, ఏప్రిల్ 9 – ప్రభాతవార్త:



కార్మిక వర్గంకోసం, పేద ప్రజలకోసం తమ జీవితాలను అంకితం చేసి పోరాడిన నాటి అమరవీరుల త్యాగాలు స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకోసం నేటితరం కమ్యూనిస్టు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ సెంటర్లో పునర్నిర్మించిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక సభ్యులు, స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు దేవూరి శేషగిరిరావు విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర మాజీ అధ్యక్షులు బందెల నర్సయ్య విగ్రహాన్ని బుధవారం వారు ఆవిష్కరించారు. తొలుత నేతల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ... సింగరేణి ప్రధాన కార్యాలయంలో సాధారణ ఉద్యోగిగా జీవితం ప్రారంభించిన శేషగిరిరావు నాడు నాటి బ్రిటీష్ తెల్లదొరల కార్మికుల దోపిడికి వ్యతిరేకంగా పోరాటాలకు శ్రీకారం చుట్టారన్నారు. బొగ్గుగనుల్లో మహిళలు, పిల్లలతో పనిచేయించే విధాన్ని వ్యతిరేకించిన తొలితరం ఉద్యమకారుడు శేషగిరిరావు అని కొనియాడారు. కమ్యూనిస్టు పార్టీ పిలుపుతో ఈ ప్రాంతంలో బ్రిటీష్ దొరల నిరంకుషపాలనకు, రజాకార్ల దోపిడి వ్యవస్థ నిర్మూళనకోసం పోరాడిన ధీశాలి శేషగిరిరావు అని, అజ్ఞాత దశానికి నాయకత్వం వహించి పోరాడన్నారు. సింగరేణి, ప్రభుత్వ, ప్రైవేటు రంగ పరిశ్రమల్లో ఎనిమిది గంటల పనివిధానం అమలు ఆయన పోరాట ఫలితమేనన్నారు. కార్మికవర్గం, ప్రజలకోసం పోరాడిన శేషగిరావుతోపాటు ఆయనతో సహచరులు రంగయ్య, పాపయ్యలు అప్పటి రజాకార్లు బూర్గంపాడు ప్రాంతంలో కాల్చి చంపారని పేర్కొన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య, వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థి దశనుంచే కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలకు ఆకర్షితులైన రుద్రంపూర్ ప్రాంతానికి చెందిన బందెల నర్సయ్య సీపీఐ, ఏఐటీయూసీలో రాష్ట్ర స్థాయికి ఎదిగారని, కొత్తగూడెం ప్రాంతాల్లో పార్టీ, యూనియన్ విస్తరణకు ఎనలేని కృషిచేశారన్నారు. గని కార్మిక ఉద్యమాలకు, అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి ఎన్నో విజయాలు సాదించారన్నారు. సి హెచ్ పి ఎస్ జిల్లా నేతగా, రాష్ట్ర నాయకుడిగా దళిత వర్గ సంక్షేమం కోసం శక్తివంచన లేకుండా కృషి చేశారన్నారు. ఎలాంటి నేతను కొత్తగూడెం ప్రాంతం కోల్పోవడం బాధాకరమని, ఆయన ఆశయాల సాధనకు పార్టీ, ప్రజాసంఘాల నాయకులు కృషి చేయాలన్నారు. వాసిరెడ్డి మురళి, గనిగళ్ల వీరస్వామి, తోట రాజు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, తాటి వెంకటేశ్వర్లు, డీ వెంకన్న, సరెడ్డి పుల్లా రెడ్డి, చంద్రగిరి శ్రీనివాస్ రావు, సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్, జిల్లా సమితి సభ్యులు ధమాలపాటి శేషయ్య, వంగ వెంకట్, వట్టికొండ మల్లికార్జునరావు, కంచర్ల జమలయ్య, రమణ మూర్తి, భూక్యా శ్రీను, భూక్యా దస్రు, పోలుమూరిశ్రీనివాస్, లక్ష్మీపతి, జక్కుల రాములు, కుమారి హనుమత్ రావు, బరిగల సంపూర్ణ, ఫహీమ్, రత్న కుమారి, మునిగడపు వెంకటేశ్వర్లు, రామచందర్, వెంకటరమణ, మద్దెల శివకుమార్, సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, అభిమానులు, బందెల నరసయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పలువురు వ్యక్తులకు జరిమాన

కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పలువురు వ్యక్తులకు జరిమాన విదిస్తూ కొత్తగూడెం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు బుధవారం తీర్పు చెప్పారు. కేసులు వివరాలు ఇలా.... పాల్వంచ టౌన్ ఎస్. ఐ. డి. రాఘవయ్య వాహన తనిఖీ చేయుచుండగా ఇద్దరు వ్యక్తులు అతిగా మద్యం తాగి తమ తమ వాహనం నడుపు చుండగా వారిని ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా అతిగా మద్యం త్రాగినట్లు రికార్డు కాగా వారిని కోర్టులో ప్రవేశపెట్టగా రెండు కేసులలో జరిమానా చెల్లించారు. మరియు లక్ష్మీదేవిపల్లి ఎస్సై జి.రమణారెడ్డి వాహన తనిఖీ చేయుచుండగా నలుగురు వ్యక్తులను బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం త్రాగినట్టు రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా నలుగురికి జరిమానా విధించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు



జూలూరుపాడు, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:

మండలం పరిధిలోని కొమ్ముగూడెం గ్రామం వద్ద చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలయ్యాయి వివరాలు ఎలా ఉన్నాయిఖమ్మం వైపు నుండి వస్తున్న కారు ఆర్టీసీ బస్సును ఓవర్ టేక్ చేయబోయి ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న కరివారిగూడెం గ్రామానికి చెందిన భార్యాభర్తలు గుగులోత్ కోటియా, లక్ష్మీ దంపతులకు గాయాలయ్యాయి. ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న అనంతరం కారు అదుపుతప్పి కొమ్ముగూడెం గ్రామంలోని పెద్దమ్మ తల్లి ఆలయ ప్రహరీని ఢీకొని ఆగిపోయింది. దీంతో ఆలయ ప్రహరీ ధ్వంసం అయింది. గాయాల పాలైన భార్యాభర్తలు ఇరువురిని స్థానికులు కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## గుర్తు తెలియని దొంగలు బైక్ చోరీ



నేలకొండపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:

నేలకొండపల్లి గ్రామంకు చెందిన పిట్టల వినయ్ అనే యువకుడి బైక్ చోరీకి గురైంది. వినయ్ తన ఇంటి ముందు బైక్ ఉంచగా ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బైక్ చోరీకి పాల్పడ్డారు. అందులో ఒకరు హెల్మెట్ ధరించగా, మరొకరు రుమాలు, టోపితో ముఖం కనిపించకుండా జాగ్రత్త పడ్డారు. ఈ చోరీ సంఘటన సోమవారం జరిగింది. ఈ దృశ్యాలు సిసి కెమెరాలో రికార్డు అయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు సిసి పుటేజ్ ఆధారంగా నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రైలు కిందపడి వ్యక్తి మృతి

మధిర ఏప్రిల్ 9 ప్రభాతవార్త :



వ్యక్తిగత కారణాలతో మానసిక ఆందోళనలో ఓ వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మధిర మోటమర్రి రైల్వే స్టేషన్ల మధ్య బుధవారం జరిగింది. మధిర రైల్వే అవుట్ పోస్టు ఇంచార్జ్ వేణుగోపాల్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బోనకల్ మండలం జానకిపురం గ్రామానికి చెందిన షేక్ నాగూర్ భాష(31) గురువారం ఉదయం దిగివకు వెళ్తున్న గుర్తుతెలియని రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారాన్ని తెలుసుకొని సంఘటన స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించి మృతుడి వివరాలు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు హెచ్ సి తెలిపారు. మృతుడు తనకున్న వ్యక్తిగత సమస్యల కారణంగా ఆత్మహత్య చేసుకున్నాడని తెలిసిందని అన్నారు. కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, మృతదేహాన్ని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి శవపంచనామా నిమిత్తం తరలించినట్లు ఆయన తెలిపారు. మృతుడి పర్థివదేహాన్ని రైలు పట్టాల నుండి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంలో దోర్నాల రామకృష్ణ, మునుగోటి నరసింహారావు సహాయపడిన నట్లు హెచ్ సి తెలిపారు.

## నాపై దాడి చేశారు

- ఉద్యోగి ఆవేదన




కారేపల్లి ఏప్రిల్ 9 ప్రభాతవార్త :

తాను కుటుంబ అవసరాలకు అప్పుగా ఇచ్చిన బాకీ ని వసూలు చేసుకునేందుకు వెళ్లగా నాపై దాడి చేశారని ప్రభుత్వ ఉద్యోగి బి మల్సూర్ తెలిపారు. కారేపల్లి లో బుధవారం విలేకరుల తో మాట్లాడుతూ సింగరేణి మండలం ఫైల్ తండా గ్రామానికి చెందిన మా బంధువులైన అజ్మీర రాజేష్ ఇంటికి ఈనెల 7వ తేదీన నేను మా అమ్మ భూక్య మారు తో పాటు ఇరువురు పెద్ద మనుషులు అక్కడికి వెళ్ళాము. అయితే సంవత్సరం క్రితం అజ్మీర రాజేష్ సతీష్ లు కుటుంబాల అవసరాల కోసం 20వేల రూపాయలు అప్పుగా ఇచ్చాను. ఆ క్రమంలో పైకము తీసుకునేందుకు వెళ్లగా అజ్మీర రాజేష్ సతీష్ లతోపాటు ఇరువురు గుర్తుతెలియని వ్యక్తులు నాపై దాడి చేసి గాయపరచడంతోపాటు దుర్భాషలాడుతూ తిట్టారని తెలిపారు . దీనికి సంబంధించి ఈనెల 8వ తేదీన కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయమై న్యాయం జరిగేలా చూడాలని అధికారులను కోరుతున్నారు.

## కుర్నవల్లి సొసైటీ చైర్మన్‌పై కేసు నమోదు

తల్లాడ, ఏప్రిల్ 09, ప్రభాతవార్త



పొట్ట దశలో ఉన్న వరి పొలాన్ని ట్రాక్టర్‌తో తొక్కించారని ఫిర్యాదు చేయడంతో కుర్నవల్లి సొసైటి చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డిపై పోలీస్‌లు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. కుర్నవల్లి రెవెన్యూ పరిధిలో వేమిరెడ్డి పద్మావతికి చెందిన ఎకరం భూమిని దాసరి శ్రీనివాసరావు అనే వ్యక్తి పొలం కౌలుకు తీసుకుని శ్రీ వరి సాగు, పంట సాగు చేస్తుండగా ప్రస్తుతం పంట పొట్ట దశలో ఉండగా ట్రాక్టర్‌తో తొక్కించడంతో తనకు లక్షా ముప్పై వేల రూపాయలు నష్టం వాటిల్లిందని, దీనికి కారకుడైన ప్రదీప్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడంతో పోలీస్‌లు కేసు నమోదు చేశారు.

# ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రచారం చేయాలి

**-బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

*భద్రాచలంటౌన్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలో జరిగిన బీజేపీ క్రియాశీలక సభ్యుల సమ్మేళన సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానం చేసిన ఆరు హామీలను అమలు పరచకుండా, ప్రజలకు నష్టం కలిగించే విధంగా పాలన కొనసాగిస్తోందని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు పెచ్చరిల్లుతున్నాయని,



ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. ఇక కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం దేశ అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. స్వచ్ఛ భారత్, ఆత్మనిర్భర్ భారత్, జన ధన్ యోజన, గరీబ్ కళ్యాణ్ యోజన వంటి పథకాలు దేశ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చాయని తెలిపారు. ఈ సందర్భంగా, ప్రతి వార్డులో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ ప్రచారం చేయాలని, ప్రజలకు ఈ పథకాల లబ్ధిని వివరించాలని, అలాగే ఏప్రిల్ 14 డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు ములిశెట్టి రామోహన్ రావు, ఆవుల సుబ్బారావు, సీహెచ్. వెంకన్న, సోషల్ మీడియా డివిజన్ కన్వీనర్ సత్యనారాయణ, మహిళా మోర్చా నాయకురాలు కోటేశ్వరి, సమీర, శ్రీహరి, ఉపేంద్ర, పానిపూరి శ్రీనివాస్, టైలర్ శ్రీనివాస్, బీజేవైఎమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, టౌన్ ప్రెసిడెంట్ సాయి లక్ష్మణ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.




# తప్పిపోయిన కుటుంబసభ్యుడిని కలిపిన ఎస్పీఎఫ్ సిబ్బంది

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనార్ధం మంగళవారం ఒక కుటుంబం రాగా ఆ కుటుంబంలోని ఒక వ్యక్తి తప్పిపోయాడు. దీంతో దేవస్థానం ఆవరణం మొత్తం వెతికి ఆచూకీ లభ్యం కాకపోవడంతో కుటుంబసభ్యులు బాధపడుతూ ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద రోధించసాగారు. ఇది గమనించిన స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆ కుటుంబసభ్యులను ఆరా తీసి తప్పిపోయిన వ్యక్తి కొరకు గాడ్ కమాండర్ గుంజా శ్రీను ఆధ్వర్యంలో ఎస్పీఎఫ్ సిబ్బంది, హోంగార్డులు కలిసి వెతకసాగారు. ఆచూకీ లభ్యం కాకపోవడంతో హోంగార్డ్ రమణయ్యను ఉదయం 5:45 బస్టాండ్‌కు పంపించి చూసి రమ్మని చెప్పడంతో సదరు వ్యక్తి బస్టాండ్‌లో ప్రత్యక్షమయ్యాడు. దీంతో దేవస్థానంకు తీసుకుని వచ్చి కుటుంబసభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ఎస్పీఎఫ్ సిబ్బందిని అభినందించారు.

# పాలకులు మారిన ప్రజల బతుకులు మారలే

**-సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



పరిపాలించే పాలకులు మారిన ప్రజల బ్రతుకుల్లో మార్పు రాలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఎం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్థానిక సమస్యలపై ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా బుధవారం భద్రాచలం పట్టణం 20వ వార్డు ఎమ్మెల్యే కాలనీలో జరిగిన ఇంటింటి సర్వే కార్యక్రమంలో ఆయన ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది ఏండ్లు పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ ప్రజల బ్రతుకుల్లో మార్పు రాలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీలు అమలు చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, కొత్త పింఛన్లు మంజూరు కాలేదని ఇంటింటి సర్వే సందర్భంగా ప్రజలు సర్వే బృందం దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నప్పటికీ మంజూరు కాలేదని, గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి మోసం చేసిందని అదే బాటలో ఈ ప్రభుత్వం నడుస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని, అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాలలో, కాలనీలలో రోడ్లు, డ్రైన్లు, కరెంటు, తాగునీరు, కరెంట్ స్తంభాలు, మొదలగు మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిపిఎం నిర్వహిస్తున్న ఇటింటి సర్వేలో వచ్చిన సమస్యలపై ప్రజలను కదిలించి ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి పార్టీ సీనియర్ నాయకులు పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి డి కనక శ్రీ శాఖ కార్యదర్శులు కాకా రమణ, జి నాగలక్ష్మి, సభ్యులు మంగమ్మ, చుక్కమ్మ, చోటిమా రాధ, హైమావతి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేగా పుట్టినరోజు వేడుకలు

*బూర్గంపహాడ్ ఏప్రిల్ 10, ప్రభాతవార్త:*



బూర్గంపహాడ్ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పినపాక మాజీ శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం లో గల ప్రభుత్వం ఆసుపత్రి నందు రోగులకు పండ్లు బ్రెడ్ పంచిపెట్టారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ నందు కేక్ కటింగ్ చేసి కార్యకర్తలు, అభిమానులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గోపి రెడ్డి రమణ రెడ్డి మాట్లాడుతూ భద్రాద్రి సీతారాములా వారు ఎల్లవేళలా ఉండలని మంచి ఆయురారోగ్యాలతో ను, అష్టైశ్వర్యాలుకలగా చేయాలని భవిష్యత్తులో ఉన్నత పదవులు అవరోధించాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల పార్టీ నాయకులు, యువజన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పోషణ పక్వాడలో భాగంగా గర్భిణీలకు సీమంత వేడుకలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



పోషణ పక్వాడా ఏప్రిల్ 8 నుంచి ఏప్రిల్ 22 వరకు జరుగుతున్న సందర్భంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు దుమ్ముగూడెం పరిధి లో మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు, సీడీపీవో జ్యోతి పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ అధికారిని స్వర్ణలత లేనినా ,వైద్య అధికారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 1000 రోజుల ప్రత్యేకత అనగా గర్భవతి గా ఉన్నప్పటి నుంచి బిడ్డ 2 సంవత్సరాలు వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన, ఆహార అలవాట్లు తెలియజేశారు. అదే విధంగా సీమంతలు వంటి కార్యక్రమాలు జిల్లా సంక్షేమ అధికారిని చేతుల మీదుగా నిర్వహించారు. సీడీపీఓ రక్తహీనత నివారణకి తీసుకోవాల్సిన ఆహార నియమాలు, పరిశుభ్రత గురించి వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామాల్లోని గర్భవతులు, లబ్ధిదారులు సూపర్వైజర్ సౌమ్య, సహణ సుల్తానా, సుశీల, అనసుర్య, చంద్రకళ, రాజేశ్వరి, పోషణ అభియాన్ బీసీ మోనిక, మరియు అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.



# సోషల్ మీడియాలో తప్పుడు కథనాలు ప్రచురిస్తున్న వారిపై ఫిర్యాదు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

ఇటీవల శ్రీరామనవమి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారపాక లోని రేషన్ కార్డ్ లబ్ధిదారుని ఇంట్లో సన్న బియ్యంతో వడ్డించిన ఆహారాన్ని శ్రీనివాసరావు కుటుంబ సభ్యుల తో కలిసి తిన్నారు. కాగా ఈ వ్యవహారంపై తప్పుడు కథనాలు సోషల్ మీడియా వేదిక ప్రచురిస్తున్న వారిపై ఆధారాలతో ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి వీరాపురం లక్ష్మణరావు లబ్ధిదారుడు శ్రీనివాసరావుతో పాటు పార్టీ నాయకులతో కలిసి బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ రాజేష్ కు బుధవారం ఫిర్యాదు చేశారు.

# భద్రాచలంలో గాలివాన భీభత్సం

**-నేలకొరిగిన చెట్లు, విద్యుత్ సరఫరాలో అంతరాయం**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణం లో మంగళ, బుధ వారం ఒక్క సారిగా వాతావరణంలో పెను మార్పులు సంబవించి గాలివాన భీభత్సం సృష్టి ంచాయి. భీకరస్థాయిలో వర్షం కురవగా కొంత సమయానికి వాతావరణం సాధారణ స్థాయికి చేరుకుంది. కాగా సాయంత్రం ఒక్కసారిగా ఈదురుగాలులు వీయడంతో పలు చోట్లు నేలకొరిగాయి. పలు కాలనీల్లో చెట్ల కొమ్ములు, ఫ్లెక్సీ పోస్టర్‌లు విద్యుత్ తీగలపై పడడంతో విద్యుత్ సరఫరా స్తంభించింది. వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు ఎక్కడెక్కడ విద్యుత్ తీగలపై చెట్ల కొమ్ములు, ఫ్లెక్సీ పోస్టర్లు పడ్డాయన్నది గుర్తించి తొలగించే ప్రయత్నం చేశారు. తాత్కాలికంగా కొన్ని కాలనీల్లో సారపాక నుంచి విద్యుత్ సరఫరాను అందించారు. వర్షం కారణంగా త్వరిత గతిన విద్యుత్ సరఫరాను పునరుద్ధరించలేకపోవడంతో భద్రాచలం పట్టణం కొన్ని గంటలు అంధకారంలో నిలిచింది. ఎట్టకేలకు శ్రమించిన విద్యుత్ అధికారులు రాత్రి సమయానికి పూర్తి స్థాయిలో విద్యుత్ సరఫరాను పునఃరుద్దరించారు.



# ఘనంగా రేగా జన్మదిన వేడుకలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు జన్మదినవ వేడుకలను ఆ పార్టీ దుమ్ముగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో లక్ష్మీనగరం గ్రామంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. గిరిజనుల సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలిప్పించిన ఘనత రేగాకే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ కణితి రాముడు, కో కన్వీనర్ ఎం.డీ.జానీ పాషా, మాజీ ఉపాధ్యక్షులు తునికి.కామేష్, ప్రచార కమిటీ అధ్యక్షులు దామెర్ల శ్రీనివాస్, మడకం.భూపతి, మాజీ సర్పంచ్ లు సరియం.సీతారాం, కాటిబోయిన.వెంకటేశ్వర్లు, లక్ష్మినగరం గ్రామ అధ్యక్షులు ఆకుల.అనిల్, మాజీ కార్యదర్శి కణితి.లక్ష్మణ్, జంగిటి.రాము, పొడుటూరి.నాగరాజు, కాకర్ల.రాజేష్, యూత్ కన్వీనర్ లంక.శివ, జిలకర.గంగరాజు, గిరిజన విభాగం నాయకులు సోయం.కృష్ణ బాబు, పూనెం.రాజేష్, సోముని. వెంకన్న, సీనియర్ నాయకులు నోముల.రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈదురుగాలులు, భారీవర్షాల ప్రభావంతో విద్యుత్ పట్ల జాగ్రత్త వహించాలి

## - కొత్తగూడెం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ మహేందర్



**కొత్తగూడెం, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:** ఈదురుగాలులు, భారీవర్షాల ప్రభావంతో విద్యుత్ పట్ల జాగ్రత్త వహించాలని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ జి.మహేందర్ తెలిపారు. ఈ క్రింది సూచనలు తప్పకుండ పాటించాలని విజ్ఞప్తి చేశారు.

- వర్షాలు కురుస్తున్నప్పుడు తడిసిన విద్యుత్ స్తంభాల స్టేవైరు/సపోర్టు వైరును మరియు స్తంభాలను, తడిచిన విద్యుత్ ఉపకరణాలను తాకరాదు. తెగిపడిన, వేలాడుతున్న, వదులుగా మరియు తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదు. గమనించిన వెంటనే సంభందిత విద్యుత్ సిబ్బందికి తెలియచేయగలరు.

- బట్టలు ఆరవేసే జి.ఐ దండెము వైర్ల పై నుండి విద్యుత్ వైర్లు వెళ్లడం వలన విద్యుత్ వైర్లలో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం వలన దండెములకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ గురయ్యే ప్రమాదం ఉందని, కనుక ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలి. అలాగే ఇంటి ముందు రేకులకు కూడా విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని వివరించారు. కనుక విద్యుత్ సరఫరా వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెంలకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.

- ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున, కరెంటు మోటార్లను కాని, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదు. వ్యవ సాయ పంపుసెట్లను మరియు స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెను. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయి. ఎర్త్ చేయబడని మోటార్లు, స్టార్టర్లు, జి.ఐ. పైపులు, ఫుట్ వాల్వ్ లు అత్యంత ప్రమాదకరం. ఎర్తింగ్ అనేది చాలా సులభంగా చేసుకోవచ్చు.

- రైతులు, వినియోగదారులు స్వయంగా తమ సొంత కరెంట్ పనులను చేసుకోకూడదని అర్హత కలిగిన ఎలెక్ట్రీషియన్ తో పనులు చేసుకోగలని విజ్ఞప్తి చేస్తున్నారు.

- పశువుల యాజమానులు పశువులను మేతకు తీసుకువెళ్ళినప్పుడు కరెంట్ ట్రాన్స్ఫార్మర్లు, స్తంభాలు దగ్గరికి వెళ్లకుండా కాపరి వాళ్ళు జాగ్రత్త వహించాలని కోరారు.

- ఇంటి వైరింగ్ కు సరైన ఎర్తింగ్ చేయండి. మరియు నాణ్యమైన ప్లగ్గులు, సెల్ ఫోన్ చార్జర్లను ఉపయోగించండి.

- ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అనధికారంగా ఫ్యూజులు మార్చడం, రిపేరుచేయడం, ఎబి స్విచ్లు ఆపరేట్ చేయడం, కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరం.

- మోటారు రిపేరు అర్హత కలిగిన ఎలెక్ట్రీషియన్ తో రిపేర్లు చేయించండి.

- వ్యవసాయ మోటార్లకు మరియు గృహాలలో అతుకులు లేని సర్వీసు వైరును మాత్రమే ఉప యోగించండి.

- సెల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడం వలన షాక్ కు గురై చనిపోతున్నారు. దయచేసి చార్జింగ్ బంద్ చేసి మాట్లాడవలసిందిగా వినియోగదారులను కోరడమైనది. ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్ కు గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదు.

- షాక్ కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని (కర్ర, ప్లాస్టిక్ లాంటి) వస్తువులను వాడడమే సరియైన పరిష్కారం.

- వినియోగదారుల గృహాలలోని నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వల్ల , నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం వలన, రైతులు స్విచ్ బోర్డు/మోటార్ స్టార్టర్ ల దగ్గర భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించక పోవడం వలన విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని అన్నారు.

-నాణ్యమైన విద్యుత్ పరికరాలు (ఐఎస్ఐ) మార్క్ గలవి వాడగలరని కోరుచున్నాము.

- గ్రామీణ వినియోగదారులు తమ పరిధిలోని క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్, సబ్ ఇంజనీర్, సెక్షన్ ఆఫీసర్ గార్లను సంప్రదించి వారి సేవలను పొందండి.

- విద్యుత్ అంతరాయానికి సంబంధించిన సమస్యలు ఉంటే ప్రజలు వాటి పరిష్కారం కోసం విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు.

# చంద్ర రాజేశ్వరరావు చిరస్మరణీయుడు

## - భూపోరాటాల్లో సీఆర్ దిట్ట

## - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:** దేశంలో భూపోరాలకు శ్రీకారం చుట్టి నిరుపేదల జీవనోపాది కల్పించిన చంద్ర రాజేశ్వరరావు చిరస్మరణీయుడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు చంద్ర రాజేశ్వర్రావు 31వ వర్ధంతిని బుధవారం శేషగిరిభవన్లో ఘనంగా నిర్వహించారు. తొలుత సిఆర్ చిత్ర పఠానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడారు. జమీందారి కుటుంబంలో జన్మించి కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆకర్షితుడై తన యావదాస్తిని పేదలకు పంపిణీ చేసిన మహానీయుడని కొనియాడారు. పేదలకు భూమి దక్కితేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వసించిన సిఆర్ దేశవ్యాప్త భూపోరాటాలకు నాందిపలికాడన్నారు. మహిళలపై దాడులు, అరాచకాలను అరికట్టేందుకే, ఉద్యమాలను అనిచివేతను పూనుకుంటున్న ప్రభుత్వాలకు అడ్డుకట్ట వేసేందుకు ఉద్యమాల్లో పాల్గొనే ప్రజలకు రక్షణ కల్పించేందుకే ఆరు దశాబ్దాల క్రితమే జనసేవాదళ్ను ఏర్పాటు చేసిన ముందు చూపు ఉన్న మహానేత అని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో పయనించి ప్రజా ఉద్యమాలకు నిర్మించడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, వంగ వెంకట్, భూక్యా దస్రు, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమార్, ఎస్ కె ఫహీమ్, నేరెళ్ల రమేష్, ధర్మరాజు, జహీర్, పుల్లోజు వెంకట్, లక్ష్మీ, గుత్తుల శ్రీనివాస్, పల్నాటి వీణ రాణి, షమీమ్, మర్రి కృష్ణ, రసూల్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

# చిరంగీ శ్రీను సేవలు మరో లేనివి.... వనమా



**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:** ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లా పోలీస్ ఆఫీసర్స్ జిల్లా అధ్యక్షుడిగా, ఎస్సైఐ ఎస్సై 42 సంవత్సరాలుగా విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వర రావు పాల్గొని శ్రీనివాస్ దంపతుల ను సత్కరించి అభినందనలు తెలియజేశారు. పోలీస్ విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించి పలువురు మన్ననలను పొంది పదవి విరమణ చేసిన పోలీస్ శాఖలో చిరస్థాయిగా నిలిచిపోతారు. చిరంగి శ్రీనివాస్ దంపతులను తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ, సీనియర్ తాజా మాజీ35వార్డు కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి శాలువాలతో ఘనంగా సత్కరించారు. వీరి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షిస్తూ. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంధాల చైర్మన్ దిండిగాల రాజేందర్, గోపాలకృష్ణ, నాగేశ్వరరావు, సుంకు సత్యనారాయణ, కందుకూరి గణేష్, సైద్ల రాజు, మేకల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ మంజూరు పట్ల హర్షం

## - మంత్రికి కృతజ్ఞతలు జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:**



కొత్తగూడెం కాకతీయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ మైనింగ్ను ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం 300 ఎకరాల్లో యూనివర్సిటీ ఏర్పాటుకు మంజూరు చేయడంలో విశేష కృషి చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కామేష్ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ జిల్లాకు మంజూరు కావడం హర్షణీయమన్నారు. రాష్ట్ర విద్యార్థులు ఇన్నాళ్లు ఎర్త్ సైన్సెస్ కోర్సు చదవాలంటే సెంట్రల్ యూనివర్సిటీలకు వెళ్లాల్సి వచ్చేదని, కొత్తగూడెంలోనే ఈ కోర్సులు అందుబాటులోకి రావడంతో విద్యార్థుల ఇక్కట్లు తీరనున్నాయన్నారు. ఇతర ప్రాంతాలతో పోలిస్తే రాష్ట్రంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ జిల్లాకు మంజూరు కావడంతో అత్యున్నత ప్రమాణాలతో వేలాదిమందికి విద్య, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని, వేల సంఖ్యలో యువ శాస్త్రవేత్తలు ఇక్కడి నుంచే దేశ భవిష్యత్తుకు బాటలు వేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ అడ్మిషన్లతో జిల్లాకు జాతీయస్థాయిలో పేరు రాబోతుందని విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తుతోపాటు కొత్తగూడెం ప్రాంతం కూడా ఇంకా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తుమ్మల గారు భవిష్యత్తులో కూడా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ముఖ్యంగా కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇదే విధంగా పాటుపడాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావు, జిల్లా ఉపాధ్యక్షుడు మాలోత్ వీరు నాయక్, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, రాయరాకుల శివ శంకర్, పూణెం మురళి తదితరులు పాల్గొన్నారు.

# బూత్‌స్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేయాలి: నరేంద్రబాబు

**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:**



బూత్ స్థాయి నుంచి బిజెపి పార్టీని బలోపేతం చేయాలని కొత్తగూడెం అసెంబ్లీ కన్వీనర్ నాగేంద్రబాబు అన్నారు. బుధవారం లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని శ్రీనగర్ కాలనీలో మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ నిర్వహించిన క్రియాశీలక సభ్యుల సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సంస్థాగతంగా బలంగా ఉన్నప్పుడే ఎన్నికలలో ఆశించిన ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు. ఈసారి స్థానిక ఎలక్షన్లో 31 పంచాయతీల గాను 31 పంచాయతీలు అభ్యర్థులను నిలబెట్టి అధిక పంచాయతీల కైవసం చేసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రవీందర్. జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీనివాసరావు. ప్రధాన కార్యదర్శులు శివాజీ, రావుల రాము, గోవిందా చారి, కవిత, కళ, రాజేష్. సుధాకర్, అరుణ, రమాదేవి, రఘు, సాంబయ్య, మోనిత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాసగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి (గుట్ట) దేవాలయంలో వైభవంగా 16 రోజుల పండుగ

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:**





పాల్వంచ శ్రీనివాస కాలనీ శ్రీనివాసగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో (గుట్ట) శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వార్షిక కళ్యాణం అనంతరం 16 రోజుల పండుగను ఘనంగా నిర్వహించారు. బుధవారం దేవాలయం పూజారులు తోలేటి నగేష్ కుమార్, ఆరుట్ల ఫణికుమారాచార్యులు ఆధ్వర్యంలో పుష్పాభిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల్లో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, దీదిలీళీ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొన్నారు. పూజారులు పట్టు కండువాతో కొత్వాల ను సత్కరించి, ఆశీర్వచనం తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయం కమిటీ సభ్యులను కొత్వాల అభినందించారు. ఈ కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు కందుకూరి రామకృష్ణ, ఊకే భద్రయ్య, ఆరుట్ల లక్ష్మణ్, బండి అంబేద్కర్, ధర్మపురి రాము, కంఠాల వెంకన్న, పసుమర్తి వెంకటేశ్వరరావు, మేదరమెట్ల శ్రీను, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్ర రాజేశ్వరరావు ధన్యజీవి

- భూ పోరాటాలకు నాంది పలికిన మహానేత సీఆర్
- ఆయన ఆశయాల సాధనకు పార్టీ శ్రేణులు

పునరంకితం కావాలి : ముత్యాల

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:**




దేశవ్యాప్తంగా భూ పోరాటాలకు శ్రీకారం చుట్టి నిరుపేద కుటుంబాలకు జీవనోపాది కల్పించిన చంద్ర రాజేశ్వరరావు ధన్యజీవి అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. సిపిఐ అగ్రనాయకులు, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వర్‌రావు 31వ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో ఘనంగా నిర్వహించారు. తొలుత సిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జమీందారి కుటుంబంలో జన్మించి కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆకర్షితుడై తన యావదాస్తిని పేదలకు పంపిణీ చేసిన మహనీయుడు చంద్ర రాజేశ్వర్‌రావు అని కొనియాడారు. పేదలకు భూమి దక్కితనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వసించిన సిఆర్ దేశవ్యాప్త భూపోరాటాలకు నాందిపలికాడన్నారు. మహిళలపై దాడులు, అరాచకాలను, ఉద్యమాల అణచివేతకు పూనుకుంటున్న ప్రభుత్వాలకు అడ్డుకట్ట వేసేందుకు ఉద్యమాల్లో పాల్గొనే ప్రజలకు రక్షణ కల్పించేందుకు ఆరు దశాబ్దాల క్రితమే జనసేవాదళ్‌ను ఏర్పాటు చేసిన ముందు చూపు ఉన్న మహానేత సీఆర్ అని కొనియాడారు. పేద ప్రజల అభ్యున్నతికోసం అహర్నిషలు శ్రమించి అమరులైన నాటి నాయకులు చూపిన మార్గంలో పయనించి ప్రజా ఉద్యమాలకు నిర్మించడమే వారికి ఇచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, అన్నారపు వెంకటేశ్వర్లు, వేములపల్లి శ్రీను, వైఎస్ గిరి, బిక్కులాల్, కొంగర అప్పారావు, చల్లా కృష్ణ, అమృత రావు, ఆదినారాయణ, కృష్ణ, బాలాజీ, రాము, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, రామారావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# విధినిర్వహణలో అంకితభావంతో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులకు సమాజంలో గుర్తింపు

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:**



ప్రభుత్వ ఉద్యోగులు తమ విధుల నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తే సమాజంలో సరైన గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూరిశెట్టి శ్రీనివాస్ ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. బుధవారం లక్ష్మీదేవపిల్లి మండలంలోని చాతకొండ రోడ్‌లో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అభినందన మహోత్సవంలో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, సూరిశెట్టి ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, దారా చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కుటుంబాలకు ఉచిత నేత్రదాన శిబిరం...

- కొత్తగూడెంలో ప్రారంభించిన డిఎస్పీ అబ్దుల్ రెహమాన్..

**కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:**





జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అదేశాలనుసారం బుధవారం కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ అధ్యక్షతన ఐఎంఏ హాల్‌లో పోలీసు, వారి కుటుంబాలకు కంటి పరీక్షల శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి క్యాంపును డాక్టర్ శరత్ వరంగల్ మాక్స్ విజన్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత నేత్ర పరీక్షా శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపు లో సుమారు 200 మందికి పైగా పరీక్షలు చేసుకున్నారు. దీనికి గౌరవ ఎస్పీ అదే విధంగా కొత్తగూడెం డిఎస్పి మాక్స్ విజన్ హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. మాక్స్ విజన్ ఆధ్వర్యంలో అధునాతన కంటి పరీక్ష చేయు యంత్రాలను తీసుకువచ్చి పోలీసు వారికి మరియు వారి కుటుంబ సభ్యులకి కంటి పరీక్ష నిర్వహించి తగిన వైద్య సూచనలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డివిజన్ పోలీస్ అధికారులు కరుణాకర్, శివ ప్రసాద్, రమేష్, రాయల వెంకటేశ్వర్లు, ఇంద్రసేనారెడ్డి, ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఈ నెల 12న దేవాలయంలో ఛండీ హోమం



**పాల్వంచ రూరల్, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:**

పెద్దమ్మతల్లి దేవాలయంలో ఈ నెల 12వ తేదీన ఛండీహోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో రజినికుమారి తెలిపారు. ఈ ఛండీహోమం జరిపించుకున్న భక్తులకు అమ్మవారు ఆయురారోగ్య, అష్టైశ్వర్యములు కలగజేస్తుందని, ఆర్థిక బాధలు తొలగి సుఖసంతోషాలతో వర్ధిలునఉలతారని వేదాలు చెప్తున్నాయని అర్చకులు తెలిపారు. హోమంలో పాల్గొనే భక్తులు రూ.2516 చెల్లించి టికెట్ తీసుకోవాలని, మీ గోత్రనామాలు నమోదు చేసుకోవాలని, చండీహోమంలో పాల్గొన్న దంపతులకు శేష వస్త్ర ప్రసాదాలతో పాటు ఉచిత అన్న ప్రసాదం ఏర్పాటు చేయబడుతుందని తెలిపారు. మరింత సమాచారం కోసం 6303408458 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

# ముస్లింల మనోభావాలను దెబ్బతీసేందుకే వక్ఫ్ చట్టాన్ని తీసుకొచ్చింది

- 13న జరగబోయే వక్ఫ్ బచావో ర్యాలీని జయప్రదం చేయండి
- డిసీసీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఖాన్



**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:**

వక్స్ చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఈ చట్టాన్ని ఉపసంహరించుకునే వరకు దశల వారిగా నిరసన చేపడతామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖాలేద్ సైఫుల్లా అన్నారు. కొత్తగూడెం మైనారిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతు వక్స్ చట్టానికి వ్యతిరేకంగా అన్ని మత, సామాజిక సంస్థల సమన్వయంతో దేశవ్యాప్త ఉద్యమానికి నాయకత్వం వహిస్తామని తెలిపింది. సవరణలను పూర్తిగా రద్దు చేసే వరకు ఊరుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. దేశంలోని ముస్లిం సమాజం ఎలాంటి భయాందోళనకు గురవ్వాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ విషయంపై తమతో కలిసి వచ్చే శక్తులతో కలిసి పోరాటం చేస్తామన్నారు. ఈ నెల 13న హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద చేపట్టనున్న వక్ఫ్ బచావో ర్యాలీ ప్రదర్శనను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు సిరాజుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు కరీం పాషా, సెక్రటరీ గౌస్ పాషా, టౌన్ అధ్యక్షులు జానీ పాషా, వైస్ ప్రెసిడెంట్ అక్బర్ బాయ్, జనరల్ సెక్రటరీ ఖామర్ బాయ్, చుంచుపల్లి మైనారిటీ అధ్యక్షులు గోరేబాబు తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో వంద పడకల హాస్పిటల్‌ను వెంటనే ప్రారంభించాలి

- ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టాలి

- బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు



మధిర ఏప్రిల్ 9 ప్రభాతవార్త :

మధిర నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా నిర్మించిన వంద పడకల ప్రభుత్వహాస్పిటల్ ను తక్షణమే ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు డిమాండ్ చేశారు. బుధవారం మధిర పట్టణంలోని ఎంప్లాయిస్ కాలనీ ప్రాంతంలో నూతనంగా నిర్మాణం చేపట్టి ఉన్న ప్రారంభానికి నోచుకోని వంద పడకల హాస్పటల్ ఎదుట పట్టణ బీజేపీ అధ్యక్షులు శివరాజు సుమంత్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు నిరసన తెలియజేసారు .ఈ సందర్భంగా అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రజలు అన్నీ సదుపాయాలతో మెరుగైన వైద్యం కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. అత్యవసర వైద్యం పక్కన పెడితే సాధారణ వైద్యానికి కూడా ఖమ్మం వెళ్లవలసి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టిన ఈ ఆస్పత్రి ని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది న్నర కావస్తున్న ప్రారంభానికి నోచుకోక పోవటం విడ్డురంగా ఉందన్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు ప్రజలకు వైద్య సేవలు భారంగా మారిన పరిస్థితుల్లో ఈ ఆస్పత్రిని ప్రారంభించి ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలను అందించాల్సిన పరిస్థితుల్లో స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఎందుకు చొరవ తీసుకోవటం లేదో ప్రజకు అర్థం కావటం లేదన్నారు. కేవలం హామీలతోనే పదేళ్లకాలం గడిపిన టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పాలన విధానంలోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజలలో విశ్వాసం లేకుండా పోయిందని విమర్శించారు. ఇప్పటికైనా డిప్యూటీ సీఎం స్పందించి తక్షణమే వంద పడకల హాస్పిటల్ ను ప్రారంభించాలని, మెరుగైనవైద్యం కోసం అన్నీ విభాగాల్లో సిబ్బందిని నియమించి ప్రజలకు సౌకర్యంగా ఏర్పాటు చెయ్యాలని ఏలూరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఈ ప్రభుత్వం పై ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా కార్యదర్శి చిలివేరుసాంబశివరావు,జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, మండల అధ్యక్షులు గుండా శేఖర్ రెడ్డి,పాపట్ల రమేష్,సీనియర్ బీజేపీ నాయకులు గడ్డం శ్రీహరి,జిల్లా నాయకులు అనగాని రామారావు, కోరివల్లి శ్రీను,బాడిశ అర్జునరావు,గరిడేపల్లి వేణు,దినకర్,గోపి,రమేష్,జిల్లేపల్లి చంటి,దేశినేని పాలెం బ్రాహ్మ తదితరులు పాల్గొన్నారు.




# మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా దంపతులకు సన్మానం



బోనకల్ ప్రభాతవార్త :

మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా బోనకల్ గ్రామానికి చెందిన శిరీష. బాలకృష్ణ దంపతులకు బుధవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల అధికారులు సన్మానించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్. ఎంపీడీవో రమాదేవి మాట్లాడుతూ. సమాజంలో మహిళలు విద్య. ఉద్యోగ. రాజకీయ రంగంలో ముందుంటున్నారఅన్నారు. ఆడపిల్ల జన్మిస్తే భారంగా భావించకుండా బాధ్యతగా పెంచి పోషించి బంగారు భవిష్యత్తును కల్పించాలని కోరారు. ఆడపిల్ల ఉన్న ఇల్లు దేవాలయం లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ స్రవంతి. ఆర్ ఐ మైథిలి. హెల్త్ సూపర్వైజర్ స్వర్ణ మార్త. ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత. పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి. అంగనవాడి. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల లేకపోతే సృష్టి మనుగడకే ప్రశ్నార్థం..

- ఆడపిల్లని దేవతలా చూడాలి...

- మా ఇంటి మణిదీపంలో... డిపిఓ

చింతకాని ప్రభాతవార్త ఏప్రిల్ 9 :



ఆడపిల్ల లేకపోతే సృష్టి మనుగడే ప్రశ్నార్థకంగా ఉంటుందని జిల్లా పంచాయతీరాజ్ అధికారిని ఆశలత పేర్కొన్నారు మండల పరిధిలోని బొప్పరం అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన మా ఇంటి మన దీపం కార్యక్రమంలో భాగంగా 20 032025 జన్మించిన బాలిక తల్లిదండ్రులు బంధువులను బుధవారం సన్మానించి వారికి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా డిపిఓ ఆశలత మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్ల పుడితే ఆదరిద్దామని వారు అన్నారు ప్రతి ఒక్కరూ ఆడపిల్లల్ని సంరక్షించుకోవాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు ఆడపిల్ల పుడితే కడుపులోనే చంపేస్తున్న పరిస్థితులు మనం ఎన్నో చూస్తున్నామని ఆడది లేనిది సృష్టి లేదని అలాంటి ఆడపిల్లల్ని మనం భారంగా భావిస్తే ఈ భూమ్మీద మానవ మనుగడే కాలగర్భంలో కలిసిపోతుందన్నారు భూమ్మీద మనుషులు ఎవరు కనిపించరు అన్నారు అనంతరం తడికమళ్ల ప్రసాద్ భవానీ దంపతులకు ఆడపిల్ల జన్మించినందుకు గాను వారిని శాలువా సత్కరించి సర్టిఫికెట్ తో అభినందించారు అంతే కాకుండా సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేశారు ఈ కార్యక్రమాములో అడిషనల్ సిడిపిఓ బి. శివమ్మ సూపర్వైజర్ ఏ.పద్మావతి , మండల పంచాయతీ అధికారి పర్వీన్, పంచాయతీ కార్యదర్శి హెల్త్ సూపర్వైజర్ ఏఎన్ఎంలు ఆయా గ్రామాల,అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నేడు ఏకేఆర్ హాస్పటల్లో ఉచిత ఎముకల వైద్య శిబిరం

- రక్త పరీక్షలు ఎక్స్ రే ఉచితం

మధిర ఏప్రిల్ 9 ప్రభాతవార్త :

మధిర పట్టణంలోని డాక్టర్ కొండలరావు నేతృత్వంలోని ఏకేఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఉచిత ఎముకలు కీళ్ల వ్యాధుల ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించనున్నారు. ఈ వైద్య శిబిరంలో విజయవాడ లోని ప్రముఖ వైద్యశాల స్వర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కి చెందిన ప్రముఖ ఎముకల కీళ్ల వ్యాధుల వైద్యులు జి. అవినాష్ వైద్య సేవలను అందించనున్నట్లు ఏకేఆర్ హాస్పిటల్ సిఎండి డా. కొండలరావు తెలిపారు. మోకాలు నొప్పులు, వెన్నుముక నొప్పులు, నడుము నొప్పులు, తుంటి మెడ ఎముకల అరుగుదల, కీళ్లవాతం కండరాల నొప్పులు తదితర రోగాలపై ఉచితం గా అవసరమైన వైద్య సేవలను అందించనున్నట్లు తెలిపారు. అవసరమైన వారికి రక్త పరీక్షలు ఎక్సే ఉచితంగా చేయబడునని తెలిపారు. మధిర నియోజకవర్గ పరిధిలోని, సరిహద్దు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సరిహద్దులోని గ్రామాలకు చెందిన ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొండలరావు కోరారు.

# గ్యాస్ ధర పెంపును నిరసిస్తూ మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

జూలూరుపాడు, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ పై 50 రూపాయల ధర పెంపుదలను నిరసిస్తూ బుధవారం జూలూరుపాడు లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు జాటోత్ కృష్ణ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు ఏడు రూపాయలు పెంచినట్లే పెంచి గ్యాస్ సిలిండర్ ధర 50 రూపాయలు పెంచడం పేద రైతులు కూలీలపై భారం పడుతుందన్నారు కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలపై గ్యాస్ ధర పెంచి భారాన్ని మోపడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు ఒకపక్క రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక సతమతమవుతున్నారని కేంద్ర ప్రభుత్వం నిత్యవసరలు ధరలు పెంచి మూలిగే నక్క పై తాటి పండు పాట చందంగా తయారైందన్నారు ఈ కార్యక్రమంలో బానోత్ ధర్మ ఏ ధులాపురం గోపాలరావు రాయల సిద్ధ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏడిఏ విజయ్ చంద్ర



ప్రభాతవార్త ముదిగొండ :

రైతులందరూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని మధిర అగ్రికల్చర్ డివిజనల్ అధికారి విజయ్ చంద్ర అన్నారు. ముదిగొండ మండలంలోని పెద్దమండవ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏ.డి.ఏ. విజయచంద్ర, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ రైతులు అందరు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని కోరారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. అలాగే వడ్లలో చెత్త ,తాలు లేకుండా తూర్పాలు పట్టుకోవాలని తేమ శాతం17 వచ్చేవరకు ఎండ పెట్టుకోవాలని అప్పుడే రైతులకు కటింగ్ లేకుండా ఉంటుందని రైతులకు విజయచంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వేణు యాదవ్, ఏ ఈ ఓ, ఎస్.కే.నాగుల్ మీరా, ఐకెపి సిబ్బంది, గ్రామ రైతులు కోడే నాగేశ్వరరావు, సింగు పూర్ణయ్య, వేణు, కుక్కల వెంగళరావు, కోడె బాబు, పరస గాని తిరుపతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ జన్మదిన వేడుకలు

ఇల్లందుటౌన్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:



ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు జన్మదిన వేడుకలను బుధవారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ తో జన్మదిన కేకును కట్ చేపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ 3 కార్యదర్శి నరేష్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, సిబ్బంది పాల్గొన్నారు.

# అధునాతన హంగులతో బీడీసీఆర్ రైల్వే స్టేషన్...

**- అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునరాభివృద్ధి**

**- భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్‌ను రూ. 25.41 కోట్లు...**

**- రైలు వినియోగదారులకు సౌకర్యం, సౌలభ్యం అందించడానికి శర వేగంగా కొనసాగుతున్న పనులు**

**కొత్తగూడెం, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:** భారతీయ రైల్వేలో ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే దృక్పథంతో భారీ స్థాయిలో రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా గొప్ప పరివర్తన దిశగా పురోగమిస్తుంది. "అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్" (ఏ.బి.ఎస్.ఎస్.) కింద తెలంగాణ వ్యాప్తంగా 40 రైల్వే స్టేషన్‌లను రూ. 2,737 కోట్ల అంచనా వ్యయంతో, ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలను అందించడానికి, వాటిని ప్రాంతీయ జనాభాకు వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి పునరాభివృద్ధి చేయబడుతున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆగస్టు 2023, ఫిబ్రవరి 2024లో తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేయడంతో ఈ పథకానికి మరింత ప్రోత్సాహం లభించింది. ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా పెద్ద ఎత్తున చేపట్టిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులు కూడా ఈ జాబితాలో ఉన్నాయి.

రైల్వే మంత్రిత్వ శాఖ రైల్వే స్టేషన్‌లను ఆధునీకరించడం, దీర్ఘకాలిక దృష్టితో నిరంతర ప్రాతిపదికన అభివృద్ధిని చేయడం లక్ష్యంగా పెట్టుకుని అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ విధానాన్ని రూపొందించింది. ఈ ఆలోచన ఎప్పటికప్పుడు పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మరియు రైల్వే స్టేషన్ల ప్రోత్సాహాన్ని పెంచే మాస్టర్ ప్లాన్ ప్రకారం వివిధ కీలక అంశాల అమలుపై ఆధారపడింది.

**– భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ గురించి సంక్షిప్త సమాచారం :**

భారతదేశం వ్యాప్తంగా రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేసే లక్ష్యంతో అమృత్ భారత్





స్టేషన్ పథకం (ఏ.బి.ఎస్.ఎస్.) కింద పునరాభివృద్ధి చేయబడుతున్న తెలంగాణ రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్లలో భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ ఒకటి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఈ రైల్వే స్టేషన్, భారతీయ రైల్వేల ప్రారంభ రోజుల నాటి గొప్ప చరిత్రను కలిగి ఉంది. ప్రారంభంలో, ఈ స్టేషన్ సమీపంలోని గనుల నుండి నిజాం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు బొగ్గును రవాణా చేయడానికి నిర్మించబడింది. కాలక్రమేణా, ఇది హైదరాబాద్, విజయవాడ, వరంగల్, ఇతర ప్రధాన నగరాలను కలుపుతూ కీలకమైన రవాణా కేంద్రంగా అభివృద్ధి చెందింది.

ఈ స్టేషన్ ప్రముఖంగా భద్రాచలంలోని ప్రసిద్ధ శ్రీ రామచంద్ర స్వామి ఆలయానికి ప్రవేశ ద్వారంగా ఉంటూ ప్రతి సంవత్సరం లక్షలాది మంది యాత్రికులను మరియు పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఈ స్టేషన్ భద్రాచలం ఆలయ పట్టణానికి సమీపంలో ఉండటం వలన భక్తులు, ప్రయాణీకులకు ఇది ఎంతో అనువుగా ఉంది. ఇటీవలి సంవత్సరాలలో, ఈ స్టేషన్ గణనీయంగా అభివృద్ధి చెందింది. ఈ అభివృద్ధిలో భాగంగా విద్యుదీకరణ, భద్రాచలం రోడ్ సత్తుపల్లి మధ్య కొత్త రైల్వే లైన్ నిర్మాణం ఉన్నాయి. ఈ కొత్త రైల్వే లైన్ ను దక్షిణ మధ్య రైల్వే మరియు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. తద్వారా బొగ్గు రవాణాను సులభతరం చేయడం, ఈ ప్రాంతంలో ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం సుమారు రూ.25.41 కోట్ల అంచనా వ్యయంతో వెయిటింగ్ రూములు, ఎస్కలేటర్, లిఫ్ట్ మరియు మెరుగైన ప్రయాణీకుల సౌకర్యాలతో సహా ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలతో మరింత పునరాభివృద్ధి చేయబడుతూ ఒక ముఖ్యమైన రైల్వే స్టేషన్‌గా నిలువనుంది.

– నాన్‌సబర్బన్ (గ్రేడ్4 (ఎన్.ఎస్.జి4)గా



వర్గీకరించబడిన భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోకి వస్తుంది.

– డోర్నకల్‌మణుగూరు సెక్షన్‌లో నున్న ఈ స్టేషన్ రూ 7.61 కోట్ల వార్షిక ఆదాయంతో సగటున రోజుకు 8020 మంది ప్రయాణీకుల రాకపోకలతో ప్రయాణీకులకు సేవలను అందిస్తుంది. భద్రాచలం రోడ్ స్టేషన్‌లో 3 జతల రైళ్లు బయలుదేరుతాయి/ముగిస్తాయి. 2 రైళ్లు ఆగుతాయి.

**– అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ప్రణాళిక చేయబడిన పనులు :**

1. స్టేషన్ భవనం ముఖద్వారం అభివృద్ధి.
2. ఆకర్షణీయమైన ప్రవేశ ద్వారం ఏర్పాటు.
3. ప్రయాణీకుల సౌకర్యార్థం 12 మీటర్ల వెడల్పు గల పాదాచారుల వంతెన (ఫుట్ ఓవర్ బ్రిడ్జి) నిర్మాణంతో పాటు 01 లిఫ్టు, 01 ఎస్కలేటర్ ఏర్పాటు.
4. ప్లాట్‌ఫామ్ ఉపరితల మెరుగుదలలు.
5. ప్లాట్‌ఫారమ్‌పై అదనపు కప్పు ఏర్పాటు.
6. ఇప్పటికే ఉన్న టాయిలెట్లకు మెరుగుదలలు, దివ్యాంగుల సౌకర్యాలతో సహ కొత్త టాయిలెట్ బ్లాకుల నిర్మాణం.
7. వెయిటింగ్ హాల్ అభివృద్ధి.
8. స్టేషన్ వినియోగదారులకు ఆహ్లాదకరమైన ప్రాకృతిక అనుభవాన్ని అందించడానికి స్టేషను ఆవరణలో పచ్చదనాన్ని పెంచడం,
9. ట్రాఫిక్ సజావుగా సాగడానికి స్టేషన్ ప్రాంగణం మెరుగుదల. స్టేషన్ ప్రాంతాలలో కళలు మరియు సంస్కృతి చిత్రీకరణ.
10. ప్రయాణీకులకు అనుకూలమైన సంకేతాలు, రైలు సూచిక బోర్డులు, కోచ్ సూచిక బోర్డులు మొదలైనవి.
11. ఇప్పటివరకు మొత్తం 45 శాతం పైగా పనులు పూర్తయ్యాయి. అన్ని పనులు ఏకకాలంలో పురోగతిలో ఉన్నాయి. రాబోయే కొన్ని నెలలలో పనులు పూర్తి చేయడంపై దృష్టి సారించారు.

# పర్ణశాల దేవస్థానంలో ఘనంగా తెప్పోత్సవం, చోరోత్సవం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు అనుబంధ ఆలయమైన దుమ్ము గూడెం మండలంలోని పర్ణశాల దేవాల యంలో శ్రీరామ నవమి బ్రహ్మోత్సవములలో భాగంగా బుధవారం సాయంత్రం స్వామివారికి ఘనంగా పవిత్ర గోదావరి నదిలో తెప్పోత్సవాన్ని అర్చకస్వాములు నిర్వహించారు. అదేవిధంగా తిరువీధి సేవ అనంతరం చోరోత్సవం (దొంగలదోపు ఉత్సవం) అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా భక్తులకు ఇట్టి ఉత్సవం యొక్క విశిష్టతను అర్చక స్వాములు వివరించి ఉత్సవమును ప్రారంభించారు. అదేవిధంగా నిత్య హోమం, నిత్య పూర్ణాహుతి, బలిహరణ కార్యక్రమాలు యధావిధిగా సాంప్రదాయానుసారంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నిర్వాణలో ఆలయ ఇన్చార్జి అనిల్ కుమార్, ముఖ్య అర్చకులు కారంపూడి కిరణకుమారాచార్యులు, వెంకటాచార్యులు, భరద్వాజ చార్యులు, రాజగోపాలాచార్యులు, నరసింహాచార్యులు పాల్గొన్నారు.

# వేసవిలో బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

**-సిపిఎస్, యుపిఎస్ రద్దు కోరుతూ మే 20న సార్వత్రిక సమ్మె**

**-టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి**



**పెనుబల్లి, ఏప్రిల్ 09, ప్రభాతవార్త :** వేసవి సెలవుల్లో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, గత రెండేళ్ళుగా ఇ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులన్నింటినీ వెంటనే విడుదల చేయాలని, 01.07.2023 నుండి అమలు చేయాల్సిన రెండవ పీఆర్సీ నివేదికను తెప్పించుకుని వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు. బుధవారం మధ్యాహ్నం వి ఎం. బంజర్ హైస్కూల్‌లో జరిగిన టిఎస్ యుటిఎఫ్ కార్యకర్తల సమావేశంలో చావ రవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సెలవులెక్కువంటూ ముఖ్యమంత్రి మాట్లాడటాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ఇతర ఉద్యోగులకు సంవత్సరానికి ముప్పై రోజులు సంపాదిత సెలవు ఇస్తారని, ఉపాధ్యాయులను వెకేషన్ డిపార్ట్మెంట్ గా ప్రకటించినందున సంవత్సరానికి ఆరురోజులు మాత్రమే సెలవులు ఇస్తారని, ఈ వాస్తవాన్ని తెలుసుకోకుండా చట్టసభల్లో ముఖ్యమంత్రి స్థాయిలో మాట్లాడటం ప్రజలను తప్పుదోవ పట్టించడం అవుతుందని అన్నారు. పెండింగ్ డిఎలు, పిఆర్సీ అడిగితే మొదటి తేదీన జీతాలు ఇవ్వలేమనడం పరోక్షంగా బెదిరించడమేనన్నారు. ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలే శరణ్యమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సిపిఎస్, యుపిఎస్ లను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20 న కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో ఉపాధ్యాయులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ రంజాన్, ప్రధాన కార్యదర్శి పి నాగేశ్వరరావు, ఎఫ్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జివి నాగమల్లేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వి వి రామారావు, మండల నాయకులు జి. వీరస్వామి, కొప్పుల శ్రీనివాస రావు, ఎన్.హెచ్.ప్రసాద్, వి. తిరుపతి రావు, కే నాగేశ్వరరావు, టి మురళీకృష్ణ, బి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రికి ఖ్యాతి తెచ్చిపెట్టిన గాలి రామ్మోహన్‌రావు

**-ఎల్లలు దాటిన ఘనత**

**-ఏకంగా ఆరు బంగారు పథకాలు కైవసం**

**-వెల్లువెత్తిన అభినందనల పర్వం**

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలంకు చెందిన వాసి గాలి రామ్మోహన్‌రావు భద్రాద్రికి వన్నె తెచ్చాడు. ఆయన విజయకేతనం ఎల్లలు దాటింది. ఒకటి కాదు ... రెండు కాదు ... ఏకంగా ఆరు బంగారు పథకాలు కైవసం చేసుకుని ఔరా అనిపించారు. దీంతో భద్రాచలం పట్టణంలోని పలువురు ప్రముఖులు, క్రీడాకారులు గాలి రామ్మోహన్‌రావును



అభినందనలతో ముంచెత్తారు. వివరాలలోకి వెళితే ... ఈ నెల 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు నేపాల్‌లో జరిగిన ఇంటర్నేషనల్ గేమ్స్ మీట్ రసవత్తరంగా సాగాయి. ఈ గేమ్స్ మీట్‌లో అన్ని విభాగాలకు చెందిన పది సంవత్సరాల నుంచి 70 సంవత్సరాల వరకు పోటీలో తలపడ్డారు. బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్, హాకీ,



వాలీబాల్, అథ్లెటిక్స్, ఫైవ్ కే వాక్, టెన్ కే వాక్ అన్ని రకాల ఈవెంట్స్‌లను నిర్వహించారు. కాగా పవర్ లిఫ్టింగ్ ఫైవ్ కే వాక్ టెన్ కే వాక్, షాట్ పుట్ డిస్క్‌తో ఇతర విభాగాలలో గాలి రామ్మోహన్‌రావు ప్రతిభ చాటి మొత్తం ఆరు బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. భద్రాచలం పేరును ఇంటర్నేషనల్ స్థాయికి తీసుకెళ్ళిన ఘనత గాలి రామ్మోహన్‌రావుకు దక్కుతుందని పట్టణంలోని పలువురు క్రీడాకారులు, ప్రముఖులు కితాబు నిస్తూ అభినందనలతో ముంచెత్తారు.

# డంపింగ్‌యార్డ్ లేక ఇబ్బందులు

**జాతీయ రహదారి మీదనే చెత్తను వేస్తున్న మున్సిపాల్ సిబ్బంది**

**వైరా, ఏప్రిల్09, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీలో డంపింగ్‌యార్డ్ లేక వార్డుల్లో చెత్తను సేకరించి రోడ్ల మీద, మురుగు కాల్వల్లో వేస్తున్నారు. దీంతో డ్రైనేజీల నుంచి దుర్వాసన, చెత్తకి నిపునవ పెట్టడంతో వచ్చే వాహనదారులకు ఇబ్బంది కావడంతో పాటు అనారోగ్యాల బారిన పడుతున్నారు. వైరా గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీ



అయినప్పటికీ నేటి వరకు ప్రభుత్వాలు మారుతున్నాయి. పాలకులతో పాటు అధికారులు మారుతున్నారు. కాని పట్టణం అభివృద్ధికి మాత్రం నోచుకోలేదు. అభివృద్ధిలో భాగమైన చెత్త సేకరణ, డంపింగ్ ప్రధాన సమస్యగా మారింది. జాతీయ రహదారిపైనే చెత్తను మున్సిపాలిటీ సిబ్బంది వేయడంతో ప్రయాణీకులు వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జనాభా పెరుగుదలకు



అనుగుణంగా పట్టణం మాత్రం అభివృద్ధి చెందలేకపోతుంది. పట్టణంలో డంపింగ్‌యార్డ్ నిర్మాణానికి ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చినా భూసేకరణలో అధికారులు మూగనోము నోచారు. వార్డుల్లో చెత్తను సేకరించి రోడ్లు, మురుగు కాల్వల్లో వేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్థలాన్ని సేకరించి డంపింగ్‌యార్డ్ ఏర్పాటు చేయాలని పట్టణప్రజలు కోరుతున్నారు.

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి



**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**అటవీ, రెవెన్యూ భూ సమస్యల పరిష్కారం చేయాలి**

**అటవీ, రెవెన్యూ శాఖల అధికారులతో సమీక్ష**

**ఖమ్మం, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:**
పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలనిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టర్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, అటవీ, రెవెన్యూ భూముల సమస్యలపై అటవీ, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి ప్రణాళికాబద్ద చర్యలు చేపట్టామన్నారు. పులిగుండాల ఎకో టూరిజం అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ప్రవేశ ద్వారం సిద్ధమవుతున్నట్లు అన్నారు. ప్లాట్ ఫామ్స్, రిషిప్షన్ సెంటర్, సఫారీ కోసం అంతర్గత రోడ్లు, సోలార్ వాటర్ తదితర సౌకర్యాల కల్పన జరుగుతున్నట్లు అన్నారు. స్థానిక మహిళా స్వయం సహాయక సంఘాలచే క్యాంటీన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వనదర్శిని కార్యక్రమం క్రింద వందలాది విద్యార్థులు పులిగుండాల సందర్శించారన్నారు. జమలాపురం ఎకో టూరిజం పార్క్ పనులు ముమ్మరంగా జరుగుతున్నట్లు తెలిపారు. టాయిలెట్ బ్లాకులు, సెక్యూరిటీ క్యాబిన్, వసతుల కల్పన పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు పురోగతి లో ఉన్నాయన్నారు. వెలుగుమట్ల లో ఇటీవల అగ్ని ప్రమాదం కావాలని చేసిందని, కేసు నమోదుచేసినట్లు ఆయన అన్నారు. హరితనిధి తో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతున్నామన్నారు. సత్తుపల్లి నీలాద్రి అర్బన్ పార్క్ అభివృద్ధి కి చర్యలు చేపట్టామన్నారు. సీఎ భూముల అప్పగింతలో సమస్యలు రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో పరిష్కరించుకోవాలన్నారు. 201 హెక్టార్ల సిఎ భూములు ఇచ్చినట్లు, ఇంకనూ 122 ఎకరాల సిఏ భూమి అప్పగించాల్సి ఉందన్నారు. ముచ్చర్ల, సింగరేణి, గుబ్బకుర్తి సిఏ బ్లాకుల్లో సమస్యలు ఉన్నట్లు, వీటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు.జిల్లాలో 23 వైల్డ్ లైఫ్ కేసులు నమోదు చేసినట్లు ఆయన అన్నారు. జిల్లాలో కొన్నిచోట్ల గిరిజనులకు ఆర్వోఎఫార్ పట్టాలు ఇచ్చిన చోట బోర్లు మంజూరు చేసినట్లు, సోలార్ లైన్ కి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పులిగుండాల ఎకో టూరిజం పై రూపొందించిన కరపత్రాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ఎస్డీసి రాజేశ్వరి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, ఎఫ్డీవో మంజుల, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరు, ఖమ్మం రూరల్**



## ఘనంగా ఎన్ ఎస్ యు ఐ 55వ ఆవిర్భావ వేడుకలు

**వేగినాటి ఉదయ్ కుమార్**

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**
ఎన్ ఎస్ యు ఐ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఖమ్మం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో ఎన్ ఎస్ వి ఐ పతాకాన్ని ఎన్ఎస్ జిల్లా అధ్యక్షుడు యోగి నాటి ఉదయ్ కుమార్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ నగర అధ్యక్షులు మొహమ్మద్ జావేదులతో కలిసి ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ఉదయ్ మరియు ఖమ్మం నగర అధ్యక్షుడు పేరం యశ్వంత్ వర్ధన్ మాట్లాడుతూ, ఎన్ ఎస్ యు ఐ 55 ఏళ్ల చరిత్ర కలిగి ఉందన్నారు. విద్యార్థుల హక్కుల కోసం, సామాజిక సేవల కోసం ఎన్నో పోరాటాలు చేసింది. ఆ తత్వాన్ని అనుసరిస్తూ మనం యువతగా సమాజంలో మార్పు తీసుకురావాలి, అన్నారు., విద్యా రంగంలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎన్ ఎస్ యు ఐ ఎల్లప్పుడూ ముందుండి, నిరుద్యోగ సమస్య, ఫీజుల భారం, విద్యా నాణ్యత వంటి అంశాలపై పోరాటం కొనసాగుతుందని హరీష్ వర్ధన్ ముదిరాజ్ తెలిపారు. ఎన్ ఎస్ యు ఐ రాజకీయ వేదిక కాదు, ఇది ప్రతి విద్యార్థి కోసం ఉన్న న్యాయ పోరాట వేదిక," అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ నాయకులు ఫజల్, టౌన్ నాయకులు గణేష్, త్రినేశ్, యశ్వంత్, రఫీ, పండు పతదితరులు పాల్గొన్నారు..



## సమాజంలో మార్పు సివిల్ సర్వీసెస్‌తో సాధ్యం

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్..**

**ఖమ్మం విద్యా విభాగం, ఏప్రిల్ 09, ప్రభాతవార్త**
సమాజంలో మనం కోరుకున్న మార్పు మనతోనే సాధ్యమవుతుందని, సివిల్ సర్వీసెస్ ద్వారా మరింత మెరుగ్గా సమాజం మార్పు సాధ్యం చేయవచ్చని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.బుధవారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో అభిరామ్ ఐఏఎస్ అకాడమి ఆధ్వర్యంలో పోటీ పరీక్షలపై యువతకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. పబ్లిక్ సర్వీస్ లో పని చేయాలనే ఆలోచనతో సివిల్స్ వంటి ఉన్నతమైన పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత మన లక్ష్యాలు, ఆదర్శాలు, ఎవరి కోసం పనిచేయాలని ఈ ఫీల్డ్ ఎంచుకున్నాం వంటి అంశాలను మర్చిపోవద్దని తెలిపారు. మనం ఎదుర్కొన్న కష్టాలు, ఇబ్బందులు ఇతరులు ఎదుర్కోకుండా సమాజంలో పది మందికి సహాయం చేసే అవకాశం పబ్లిక్ సర్వీస్ ఉద్యోగులకు అందుతుందని, ఏ రంగంలో లేని సంతృప్తి ఇక్కడ మనకు దొరుకుతుందని అన్నారు. పోటీ పరీక్షలలో విజయం సాధించాలంటే మన మేధాశక్తి కన్నా పట్టుదల, ధైర్యం చాలా అవసరమని, ఒకసారి విఫలమైనప్పటికీ ధైర్యంగా మరోసారి ప్రయత్నించాలని కలెక్టర్ తెలిపారు. మన సొంత కారణాలు మాత్రమే మనం విఫలమైనప్పుడు మరోసారి ప్రయత్నించేందుకు అవసరమైన ధైర్యం అందిస్థాయి అని అన్నారు.సమాజంలో మనం కోరుకున్న మార్పు మనతో సాధ్యం అవుతుందని అన్నారు. అనంతరం గ్రూప్ 1 పోటీ పరీక్షలో ర్యాంకర్లకు మెమంటోలు అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, అభిరామ్ ఐఏఎస్ అకాడమీ ఫౌండర్ అండ్ డైరెక్టర్ వి. అభిరామ్, డిగ్రీ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలి



**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాల కల్పనకు చర్యలు**

**వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష**

**ఖమ్మం ఏప్రిల్ 9, ప్రభాత వార్త:**
మెరుగైన సేవలతో ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లా ప్రధాన ఆసుపత్రిలో వసతులు, వైద్య కళాశాల లో సౌకర్యాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సౌకర్యాల మెరుగుపర్చుటకు చర్యలు చేపట్టాలన్నారు. టాయిలెట్ల మరమ్మత్తులు, అవసరమైన క్రొత్త తాయిలెట్ల నిర్మాణంనకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. విభాగాల వారిగా కావాల్సిన సౌకర్యాల నివేదిక ఇవ్వాలన్నారు. ఓపి గదులు చిన్నవిగా ఉండడం వల్ల ఇబ్బందిగా ఉన్నట్లు, సరిపోవు విధంగా ప్రత్యామ్నాయ గదులు చూడాలన్నారు. మరో అంతస్తు, లిఫ్ట్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. రేడియాలజిస్ట్ తదితర కావాల్సిన సిబ్బందిని అవుట్ సోర్సింగ్ పై నియామకానికి చర్యలు తీసుకోవాలని, కావాల్సిన పరికరాలు, టెస్టింగ్ కిట్స్, మందుల జాబితా సమర్పించాలన్నారు. ఎలక్ట్రిషియన్, ప్లంబర్ లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాల వసతులు, మరమ్మతులపై దృష్టి పెట్టాలన్నారు. ఆరోగ్యశ్రీ వార్డ్ ను అభివృద్ధి చేయాలన్నారు. ఆరోగ్యం ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కని, ప్రజలకు నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించే బాధ్యత మనపై ఉందని కలెక్టర్ అన్నారు. ప్రతి విభాగాధిపతిని వారి వారి విభాగంలో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సౌకర్యాల విషయమై వెంటనే చర్యలు చేపట్టనున్నట్లు అన్నారు. వైద్యాధికారులు సేవాదృక్పథంతో ప్రజలకు వైద్య సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ఉప జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. సైదులు, వైద్యాధికారులు, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ షఫీయుల్లా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి బ్యాంక్ 22 వ శాఖ ప్రారంభం

**అట్టహాసంగా ప్రారంభించిన చైర్మన్ చెరుకూరి కృష్ణ మూర్తి**

**ఖమ్మం ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**



భద్రాద్రి బ్యాంక్ 22 వ శాఖ ను బ్యాంకుచైర్మన్ చెరుకూరి కృష్ణ మూర్తి అట్టహాసంగా ప్రారంభించారు. స్ట్రాంగ్ రూమ్ ను వర్తక సంఘం అధ్యక్షుడు వనమా విశ్వేశ్వరరావు.. క్యాష్ కౌంటర్ ను హరిహర సుత అయ్యప్ప క్షేత్రం చైర్మన్ కొప్పురావూరి వెంకటేశ్వరావు పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ చేరుకూరి కృష్ణ మూర్తి మాట్లాడుతూ అంచెల అంచెల గా ఒక్క శాఖ తో ప్రారంభం అయ్యి నేడు 22 వ శాఖను ప్రారంభించా మని..70 వేల మంది ఖాతా దారులు ఉన్నారని..బ్యాంక్ సుమారు 1000 కోట్ల టర్నోవర్ కలిగివుంది అని....కస్టమర్ల కు గృహ వ్యాపార చిన్న తరహా పరిశ్రమలు.. ఎడ్యుకేషన్ మరియు అన్ని రకాల లోన్స్ ఇస్తామని...బ్యాంక్ అన్ని రకాల సేవలను ప్రజలకు అందిస్తుంది అని చైర్మన్ తెలిపారు...ఈ కార్యక్రమం లో బ్యాంక్ సి ఇ ఓ దాసరి వేణుగోపాల్... డి జి ఎం, ప్రసాద్...వైస్ చైర్మన్ లు సన్నే ఉదయ్ ప్రతాప్..వేముల పల్లి వెంకటేశ్వరావు..బ్యాంక్ డైరెక్టర్స్ మేనేజర్ లు.వైరా పట్టణ ప్రముకులు పాల్గొన్నారు.

## బొగ్గు ఉత్పత్తికి నిర్ధిష్టమైన ప్రణాళికలు రూపొందించుకోవాలి

**- మణుగూరు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్(పీపీ) కె.వెంకటేశ్వర్లు**



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 09:**

భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని బొగ్గు ఉత్పత్తికి నిర్ధిష్టమైన ప్రణాళికలు రూపొందించుకోవాలని సింగరేణి సంస్థ డైరెక్టర్(పీపీ) కె.వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భగనిని సందర్శించి మ్యాన్ రైడింగ్ సిస్టం, మైన్ జియోలజికల్ కండీషన్స్, సేఫ్టీ, గనివద్దగల బంకర్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో పూర్తిగా రక్షణ సూత్రాలు పాటించాలన్నారు. 2024-25వార్షిక లక్ష్యమైన 115లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, ఓబీ లక్ష్యాలు సాధించేందుకు సమిష్టికృషితో పనిచేయాలన్నారు. పనిగంటలు పెంచుకొని మ్యాన్‌పవర్, యాంత్రికశక్తిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. మణుగూరు ఏరియా నుంచి బీటీపీఎస్‌తో పాటు ఇతర పరిశ్రమల వినియోగదారులకు నిరాటంకంగా నాణ్యమైన బొగ్గు సరఫరా జరిగేలా ఏరియా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం దుర్గం రామచందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, కొండాపురంమైన్ పీవో పి.వీరభద్రరావు, ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, డీజీఎం(ఐఈడీ) వెంకట్రావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకటరామారావు, నర్సింహారావు, సురేష్, సీవీరెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్, సీఎంవోఏఐ ప్రతినిధి కృష్ణమూర్తి, సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం

**- ముఖ్యఅతిథిగా హాజరైన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 09:**

మండల పరిధిలోని ఆనందపురం పంచాయితీ లో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమ అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరైనారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని,కాంగ్రెస్ పార్టీ మేనిపెస్టో లో చెప్పిన విధంగా రాష్ట్ర ప్రజలకు రేషన్ షాప్ ల ద్వారా ఉచితం గా ఒక వ్యక్తి కి ఆరుకేజీల చొప్పున సన్నబియ్యం పంపిణి చేస్తుంది అని అన్నారు.పేదల కడుపు నింపేందుకే ఈ సన్న బియ్యం పథకం అని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన విధంగా సన్నబియ్యం పంపిణి చేస్తుంది అని అన్నారు. గత ప్రభుత్వం చేయని పనులు ఈ ప్రజా ప్రభుత్వం చేస్తుంది అని త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనే లక్ష్యంగా పని చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో అశ్వాపురం తహశీల్దార్ స్వర్ణ, సివిల్ సప్లై డిటి శివకుమార్, ఎంపీడీఓ వరప్రసాద్, ఎంపీవో ముత్యాలరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వడదెబ్బ జాగ్రత్తలపై అవగాహన కల్పించాలి

**- ఆస్పత్రికి వచ్చే గిరిజనులపట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలి**

**- మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని సందర్శించిన ఐటీడీఏ పీవో బి.రాహుల్**



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 09:**

ఎండలు ముదురుతున్నందున గిరిజనులు వడదెబ్బకు గురయ్యే అవకాశముందని వడదెబ్బ జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వైద్యపరీక్షల కోసం ఆస్పత్రికి వచ్చే గిరిజనులపట్ల డాక్టర్లు, సిబ్బంది మార్యాదపూర్వకంగా నడుచుకోవాలన్నారు. మారుమూల గ్రామాల నుంచి వచ్చే ఆదివాసీ గిరిజనులకు సరైన వైద్యంచేసి మందులు అందజేయాలన్నారు. ముఖ్యంగా గర్భిణీస్త్రీలపట్ల ప్రత్యేకజాగ్రతలు తీసుకోవాలని, వారు ఇబ్బంది పడకుండా వారి గ్రామాల నుంచి అంబులెన్స్ లో ఆస్పత్రికి తీసుకురావాలని డెలివరీ అయ్యేవరకు పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉన్నది లేనిదీ పరిశీలించి తల్లితో పాటు బిడ్డకు కూడా సక్రమంగా వైద్యచికిత్స లు చేయాలన్నారు. డాక్టర్లు, వైద్యుసిబ్బంది ఖచ్చితంగా సమయపాలన పాటించి విధులు నిర్వహించాలన్నారు. అనంతరం మణుగూరు తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలను సందర్శించి రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్‌యువ వికాసం హెల్ప్‌డెస్క్ వివరాలు పరిశీలించారు. నిరుద్యోగులైన గిరిజన యువకులు రాజీవ్‌యువవికాసం పథకం కోసం ధరఖాస్తు చేసుకునేందుకు వచ్చేవారికి సలహాలు సూచనలు ఇచ్చి తప్పులు లేకుండా ధరఖాస్తులు పూర్తిచేసి తప్పనిసరిగా ఆన్‌లైన్ చేయించాలన్నారు. ఈ నెల 14వరకు అవకాశమున్నందున నిరుద్యోగ యువత ఎక్కువశాతం ధరఖాస్తులు చేసుకునే విధంగా మున్సిపల్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏడీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ చైతన్య, ఆస్పత్రి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

**- చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 09:**

మండల పరిధిలోని ఆనందపురం గ్రామపంచాయితీ లో మండలానికి చెందిన 44 మందికి 44,05,104 లక్షల విలువ గల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం తహశీల్దార్ స్వర్ణ, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

## అన్నివర్గాల సంక్షేమమే ప్రజాప్రభుత్వ ధ్యేయం

**- మణుగూరులో సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట భోజనం చేసిన ఎమ్మెల్యే పాయం**



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 09:**

అన్నివర్గాల ప్రజల సంక్షేమమే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీ పథకంలో భాగంగా కుంజా ఎర్రయ్య అనే నిరుపేద లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసి మాట్లాడారు. ప్రజాప్రభుత్వం కొలువుదీరిన అనతికాలంలోనే అద్భుతమైన రీతిలో ప్రజాసంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అందజేస్తుందన్నారు. ప్రతిపథకం ద్వారా ప్రభుత్వం ప్రజాదరణ పొందుతుందన్నారు. సన్నబియ్యం లబ్ధిదారుని కుటుంబసభ్యులతో కలిసి భోజనం చేయడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ కుటుంబం ప్రజాప్రభుత్వం అమలుచేస్తున్న గృహజ్యోతి, ఉచితబస్సు ప్రయాణం, గ్యాస్ సబ్సీడీ, ఇందిరమ్మ ఇల్లు, సన్నబియ్యం వంటి మహోన్నత సంక్షేమ పథకాలను అందుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, పట్టణ అధ్యక్షులు శివసైదులు, మాజీ సర్పంచ్ తాటి భిక్షం, కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ అధ్యక్షులు రహీంపాష తదితరులు పాల్గొన్నారు.

## పగిడేరు బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 09:**

మణుగూరు మండలం పగిడేరు (శాంతినగర్) గ్రామంలోని బ్రిడ్జిని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం పరిశీలించారు. ఈ ఏడాది కురిసిన వర్షాలకు పగిడేరు ఊరచెరువు అలుగు ఉధృతికి బ్రిడ్జి పూర్తిగా దెబ్బతినడంతో నూతనంగా బ్రిడ్జి, కాల్వను నిర్మించేందుకు అవసరమైన ప్రతిపాధనలు తయారుచేయనున్నట్లు తెలిపారు. త్వరలోనే ఇరిగేషన్ అధికారులతో కలిసి ఊరచెరువు అలుగును, బ్రిడ్జిని పరిశీలించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, పట్టణ అధ్యక్షులు శివసైదులు, కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ అధ్యక్షులు రహీంపాష తదితరులు పాల్గొన్నారు.

## బిసి,ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా బిసి,ఓబిసి సింగరేణి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన బ్రాంచ్ కమిటీని బుధవారం సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా పులి. పూర్ణచందర్, ఏరియా కార్యదర్శులుగా బికె. సాంబయ్య, పి. పవన్ కుమార్, ఎజి. శివప్రసాద్, బ్రాంచ్ సెక్రటరీలుగా యండి. అన్వర్, గుగ్గిల్ల యాదగిరి, జాయింట్ సెక్రటరీగా లీలా కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సిహెచ్. రామలింగేశ్వర్ రావు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పోతునూరి. మాధవరావు, కోశాధికారిగా సదానాల శ్రీనివాస్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలుగా కె. సత్యనారాయణ, జి. ఆనంద్, జాయింట్ సెక్రటరీగా కె. నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి. సత్యనారాయణ, జక్కుల శ్రీనివాస్, నాయిని సైదులు, ఉమెన్స్ కో ఆర్డినేటర్ గా ఈ. మోనిక, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా బయ్య వరప్రసాద్, గున్నాల విజయ్, సి. వేణు, ఎన్. రాజశేఖర్ లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు అధ్యక్షుడు నాగేశ్వరరావు, జనరల్ సెక్రటరీ నల్లపూరి రమేష్ లు అభినందనలు తెలిపారు.

## రైతన్నకు కన్నీటిని మిగిల్చిన అకాల వర్షం

- గాలి దుమారానికి నేల వాలిన పంటలు
- టన్నుల సంఖ్యలో రాలి కింద పడిపోయిన మామిడి కాయలు
- పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించి, రైతులను ఆదుకోవాలి: ప్రజా సంఘాల నాయకులు

కల్లూరు, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:



కల్లూరు మండలంలో సోమవారం, మంగళవారం సాయంత్రం కురిసిన అకాల వర్షం రైతన్నకు కన్నీరు మిగిల్చింది. రూపాయి, రూపాయి అప్పు తెచ్చి పెట్టిన పెట్టుబడి అంతా గాలి దుమారానికి నేల పాలయింది. పంట చేతికి వచ్చింది కదా కోసి మార్కెట్ కి తరలించి అప్పులు తీరుద్దామనుకుంటున్న సమయంలో సోమవారం సాయంత్రం వచ్చిన గాలి దుమారానికి టన్నుల సంఖ్యలో మామిడికాయలు రాలిపోయాయి. వాయు దేవుడిని ఆపే శక్తి లేని రైతన్న, చమర్చిన కళ్ళతో , బరువెక్కిన గుండెతో ఇక చాలు ఈ విధ్వంసం ఆగు వాయుదేవుడా అంటూ ప్రార్థించాడు. కనికరం లేని వాయుదేవుడు చేయాల్సిన నష్టాన్ని చేసి మాయమైపోయాడు. కోసిన వరి ధాన్యం కొయ్యని వరి పంట, ఎకరాల మామిడి తోటలను లీజుకు తీసుకుని, అప్పులు తెచ్చి మరి భారీగా పెట్టుబడి పెట్టారు. దిగుబడి బాగా రావటంతో తెచ్చిన అప్పులు పోను రూపాయి మిగులుతుంది అనుకున్నాడు. మరో రెండు రోజులలో కాయలు కోయటానికి సిద్ధమవుతుండగా, ప్రకృతి పగబట్టింది, భగ భగ మండే సూర్యుడు పక్కకు తప్పుకున్నాడు. వాయువు, వరుణుడు అనుకోని అతిదిలా వచ్చి రైతన్నల ఆశలను అడియాశలు చేశారు. సుమారు 30 నుండి 50 కిలోమీటర్ల వేగంతో వీచిన గాలులకు మామిడికాయలు టన్నుల సంఖ్యలో రాలి కింద పడిపోయాయి. అకాల వర్షానికి సుమారు రూ. 15 లక్షల నష్టం వాటిలినట్లు రైతులు తెలియజేశారు అకాల వర్షం తన నోట్లో మట్టి కొట్టిందని. ఈసారైనా అప్పులు తీరతాయనుకున్నానని, కానీ తన ఆశలన్నీ అడియాశలు అయ్యాయని, తనను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాడు. కల్లూరు మండల మామిడి రైతులు అకాల వర్షానికి ఎందరో రైతులు బలైపోయారు. వరి, మామిడి, మిర్చి, మొక్కజొన్న, అరటి వంటి పంటలకు భారీగా నష్టం వాటిల్లింది. కాయా కష్టం చేసి ఆరుగాలం శ్రమించిన రైతన్న ప్రకృతి ప్రకోపానికి బలైపోతున్నాడు. తక్షణమే వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులు జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించి, రైతులను ఆదుకోవాలని ప్రజా సంఘాల నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## ఘనంగా రేగా జన్మదిన వేడుకలు

ఇల్లందుటౌన్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:



బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు జన్మదిన వేడుకలను బుధవారం బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బుధవారం మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ కార్యాలయం వద్ద దిండిగల రాజేందర్ జన్మదిన కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిలివేరు సత్యనారాయణ, ఎస్. రంగనాథ్, పరుచూరి వెంకటేశ్వర్లు, అజ్మీర భావ్ సింగ్ నాయక్, నెమలి ధనలక్ష్మి, మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, గిన్నారపు రాజేష్, సాత్తాల హరి కృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, కడగంచి వీరస్వామి, చాంద్ పాషా, లలిత్ కుమార్ పాసి, తోటకూర శ్రీకాంత్, ఘాజి, గడ్డి శ్రీను, కొండ్రు రవికాంత్, వార రమేష్, మూలుగుండు ఉపేందర్, రామ్ లాల్ పాసి, కిషన్ పాసి, బజారు సత్యనారాయణ, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## చండ్రా రాజేశ్వరరావు 31వ వర్ధంతి

ఇల్లందు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:



భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి, కమ్యూనిస్టు పార్టీ నిర్మాతలో ఒకరైన చండ్రా రాజేశ్వరరావు 31వ వర్ధంతి వేడుకలను బుధవారం సిపిఐ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. చండ్రా రాజేశ్వరరావు చిత్రపటానికి సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కె. సారయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చండ్రా రాజేశ్వరరావు తన యావదాస్తిని పేద ప్రజలకు పంచిన మహా వ్యక్తి అని కొనియాడారు. జనసేన దళ్ స్థాపించి బెజవాడ రౌడీలు, గుండాల్లో సింహ స్వప్నం అయ్యాడన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్, నాయకులు బొల్లి కొమరయ్య, మోజేష్, కాశ బోయిన నాగేష్, బొప్పిశెట్టి సత్యనారాయణ, బజారు ఆంజనేయులు గౌడ్, గూళ్ల ధర్మేందర్, వలి తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు యువత బానిస కావద్దు

-ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడి

నేలకొండపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్తః



మాదక ద్రవ్యాలకు యువత బానిస కావద్దని, ఆరోగ్యం పాడుచేసుకోవద్దని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు కళాశాల అధ్యాపకులతో కలిసి మాదక ద్రవ్యాల నిర్మూలనకు సంభందించిన వాల్‌పోస్టర్‌లను ఆమె ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వలన జరిగే అనర్ధాలను ఆమె వివరించి చెప్పారు. మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం విద్యార్ధులు కృషి చేయాలని ఆమె అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, యాంటీ డ్రగ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వెంకటేశ్వరరెడ్డి, కళాశాల అధ్యాపకులు, విద్యార్ధులు పాల్గొన్నారు.




### ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఉచిత పాలిసెట్ శిక్షణ

ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:



ఇల్లందు ఏరియాలో 2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థులకు ఉచితంగా పాలీసెట్ శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు ఏరియా జియం వీసం కృష్ణయ్య తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఇల్లందు సింగరేణి కాలరీస్ ఏడెడ్ ఉన్నత పాఠశాలలో ఈనెల 10 నుంచి పాలిసెట్ శిక్షణ ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణను స్థానిక విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కోసం ఇల్లందు ఏరియా సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయులును సంప్రదించాలన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన దయానంద్

తల్లాడ, ఏప్రిల్ 09, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ధాన్యానికి బోనస్ కల్పించి, ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు. బుధవారం కలకొడిమ, కుర్నవల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అనంతరం రైతులతో మాట్లాడారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, సన్న బియ్యం పండించిన రైతులకు గతంలో ఎన్నడూ లేని విధంగా క్వింటాకు రూ. 500 బోనస్ ప్రకటించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఎండి. తాజుద్దీన్, మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, దిరిశాల నరసింహారావు, తూము వీరభద్రరావు, ప్రదీప్‌రెడ్డి, గుర్రం శ్రీను, ఆదూరి దాసురావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికల సమ్మె నోటీసు అందజేత

నేలకొండపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్తః

ఈ నెల 19వ తేదీన గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కార ం కోసం జరుగనున్న సమ్మెను పురస్కరించుకుని బుధవారం నేలకొండపల్లి ఎంపిడివో యం. యర్రయ్యకు సిఐటియు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె నోటీసును అందచేసారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే రేగా జన్మదిన వేడుకలు

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 09:**



మణుగూరు బీఆర్ఎస్‌పార్టీ కార్యాయంలో బుధవారం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ నాయకులు, కార్యకర్తలు రేగా కాంతారావుకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు పీఏసీఎస్ సొసైటీ అధ్యక్షులు, బీఆర్ఎస్‌పార్టీ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు, పట్టణ కన్వీనర్ కుంటా లక్ష్మణ్, మాజీ జడ్పీటీసీ పోశం నర్సింహారావు, నూకారపు రమేష్, ముత్యం బాబు, వట్టం రాంబాబు, అడపా అప్పారావు, యాదగిరిగౌడ్, ఆవుల నర్సింహారావు, ముద్దంగుల కృష్ణ, అక్కి నర్సింహారావు, జావిద్‌పాష, పాకాల రమాదేవి, బోశెట్టి రవి, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి

**జూలూరుపాడు, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:**



మండల పరిధిలో వినోబా నగర్ గ్రామంలో మొక్కజొన్న పంట సాగు చేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, మొక్కజొన్న విత్తనాల కంపెనీ యాజమాన్యం, ఏజెంట్ల పైన చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం రైతులతో కలిసి మండల వ్యవసాయ అధికారి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో అనేక మంది రైతులు వివిధ కంపెనీలకు చెందిన ఆడ మగ మొక్కజొన్న పంటలను సాగు చేశారని, విత్తనాలు వేసే సమయంలో కంపెనీలు ఏజెంట్లు రైతులకు మాయమాటలు చెప్పి మేమే పంటను కొనుగోలు చేస్తామని హామీలు ఇచ్చి నేడు పంట దిగుబడి సరిగా రాలేదని సాకుతో మొక్కజొన్న పంటను ఇరిపించకుండా కంపెనీలు ఏజెంట్ పట్టించుకోకుండా తిరుగుతున్నారని ఆరోపించారు దీంతో పంటను సాగు చేస్తున్న రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. భారతి, రక్షియం కంపెనీలకు చెందిన విత్తనాలను హిమామ్ నగర్ చెందిన ఒక ఏజెంట్ ద్వారా రైతులు సాగు చేశారని ఆంధ్రా నుంచి వచ్చిన డీలర్లు రైతులకు నకిలీ విత్తనాలను అంట గట్టి కనిపించకుండా పోయారని, హిమామ్ నగర్ కు చెందిన ఏజెంట్ కూడా పట్టి పట్టనట్లుగా వ్యవరిస్తున్నాడని రైతులు ఎన్నోసార్లు సంప్రదించిన మీ ఇష్టం వచ్చినట్టు చేసుకోండి మొండిగా మాట్లాడుతున్నాడని, ఏజెంట్ పైన డీలర్ల పైన ప్రభుత్వం కటిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా పంట నష్టపోయిన రైతులను వ్యవసాయ రెవెన్యూ అధికారులు సర్వే చేసి రైతులకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం చెల్లించాలని కృష్ణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గోపాలరావు బానోత్ ధర్మ రైతులు పాల్గొన్నారు.

## పాపకొల్లు పాఠశాలకు బీరువా వితరణ

**జూలూరుపాడు, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:**

మండలం పరిధిలోని పాపకొల్లు గ్రామంలో సిపిఎస్ పాఠశాల లో 5 వ తరగతి విద్యార్థుల కు బుధవారం వీడ్కోలు కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థిని అయిన బి జ్యోతి తన తండ్రి శేషయ్య జ్ఞాపకార్థం పాఠశాలకు కి బీరువా వితరణ చేశారు . శేషయ్య పాపకొల్లు పాఠశాలలో దశాబ్ద కాలం పాటు గతంలో ఉపాధ్యాయుడిగా పని చేశారు. . ఈ కార్యక్రమంలో కొదుమూరి కోటేశ్వరరావు రామిశెట్టి రాంబాబు, బండ్ల మధుసూదన్ రావు, ఏదులాపురం గోపాలరావు, ధారావత్ నాగేశ్వరరావు, ప్రకాష్, అమృనాయక్, నవీన్ రాథోడ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో సంద్ర రాజేశ్వరరావు వర్ధంతి

**అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**



సిపిఐ సీనియర్ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు సంద్ర రాజేశ్వరరావు 31వ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీమ్ రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. మానవతా వాది అయిన రాజేశ్వరరావు పార్టీ కార్యాలయాలలో పనిచేసే చిన్న చిన్న కార్యకర్తలను సైతం ఆప్యాయంగా పలకరించేవారు. ఆయన పార్టీకి ఎనలేని కృషిచేశారని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో ఉద్యమాలు చేశారని అన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతీఒక్కరూ పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో జోగిరాజు, జక్కం బలరామ్, జాకీర్, పఠాన్ జలాల్, అనిల్, అబ్బాస్, చెన్నారావు, సత్యవతి, రసూల్‌భీ, శ్రావణి, నాని తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్‌ధర వెంటనే తగ్గించాలి

### - మణుగూరు పట్టణంలో సీపీఐ ధర్నా

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 09:**



కేంద్రప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగించాలని డిమాండ్ చేస్తూ మణుగూరు పట్టణంలో బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో గ్యాస్‌బండతో నిరసనధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భగా మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మికుమారి, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ మాట్లాడుతూ.. కేంద్రప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలుచేయకుండా గ్యాస్‌ధరను రూ.50 కావాలని పెంచడం జరిగిందన్నారు. గ్యాస్‌ధర పెరగడం వలన సామాన్య, పేద, మధ్యతరగతి కుటుంబాలపై పెనుభారం పడుతుందన్నారు. వెంటనే పెంచిన ధరను ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితిసభ్యులు ఎస్కే.సర్వర్, జీవీ, మాజీ సర్పంచ్ బాడిష సతీష్, కోటేశ్వరరావు, సమ్మక్క, నిర్మల, ప్రమీల, రేణుక, సుశీల, రాములు, సంపత్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్ర రాజేశ్వరరావు వర్ధంతి

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 09:**

మణుగూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో బుధవారం చంద్ర రాజేశ్వరరావు వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి మున్నా లక్ష్మికుమారి, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, ఎస్కే. సర్వర్, జీవీ, మాజీ సర్పంచ్ బాడిష సతీష్, కోటేశ్వరరావు, సమ్మక్క, నిర్మల, ప్రమీల, రేణుక, సుశీల, రాములు, సంపత్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.







## ఘనంగా రేగా కాంతారావు జన్మదిన వేడుకలు

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**



మండల కేంద్రం అశ్వారావుపేటలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు జన్మదిన వేడుకలను నిర్వహించారు. యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి పలువురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, యుఎస్ ప్రకాషరావు, మోహన్‌రెడ్డి, నారం రాజశేఖర్, తాళం సూరి, బజారయ్య, చిన్నబ్బాయి, రమేష్, శ్రీను, మోటూరి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి తీరును నిరసశిస్తూ నేడు నిరసన కార్యక్రమాలు

**దమ్మపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**



గ్యాస్, డీజిల్ ధరలు పెంచి సామాన్యులపై దరల భారాన్ని మోపుతున్న కేంద్ర ప్రభుత్వ తీరును నిరశిస్తూ నేడు మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఓ ప్రకటనలో ఆయన మాట్లాడతూ ఇప్పటికే జిఎస్‌టి పేరుతో ప్రజల జేబులు గుల్ల చేస్తుందని ధరల పెరుగుదలతో మరోపక్క సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారని, సామాన్యులకు బ్రతుకు భారంగా మారి సతమతమౌతున్నారని అన్నారు. మోడీ, షాలు దేశ వనరులను బడా కార్పొరేట్‌లకు కట్టబెడుతూ వారికి రాయతీలు, బకాయిలు రద్దు చేస్తూ ప్రజల మీద భారాలు మోపుతుందని వీటిని కప్పిపుచ్చుకోవడానికి మన ఉన్మాదాలను రెచ్చగొడుతుందని ఆరోపించారు. వెంటనే పెంచిన గ్యాస్, డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

## సిఎంఆర్ఎఫ్ దరఖాస్తులు అందజేసిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**

అనారోగ్యంతో వైద్యం చేయించుకొని ముఖ్యమంత్రి సహాయ నిధికి నియోజకవర్గం నుండి పలువురు దరఖాస్తు చేసుకున్న వాటిని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం సెక్రటిరియేట్‌లో అందజేశారు. హైదరాబాద్ పర్యటనలో ఉన్న జారె తెలంగాణ సెక్రటిరియేట్‌లో సంబంధిత సిఎంఆర్ఎఫ్ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి వచ్చిన దరఖాస్తులను అందజేశారు.



## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో మా ఇంటి మణి దీపం కార్యక్రమం

- ఆడపిల్లలు జన్మించటం అదృష్టంగా భావించాలి
- మగ పిల్లలతో సమానంగా పెంచాలి
- మండల స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్



కామేపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కామేపల్లి లో పండుగ వాతావరణం లో మా ఇంటి మణిదీపం కార్యక్ర మం ను బుధవారం నిర్వహిం చారు.జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాల మేరకు ఘనం గా మా ఇంటి మణిదీపం కార్య క్రమం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆడపిల్లలకు జన్మనిచ్చి న కేశగాని ఉదయ్ కల్పన దంపతలను శాలువా కప్పి మండల స్పెషల్ ఆఫీసర్ ఎంవి మధుసూదన్, తాసిల్దార్ సిహె చ్ సుధాకర్, ఎంపీడీవో జి.ర వీందర్,డాక్టర్ జి.శిరీష, ఐసిడి ఎస్ కామేపల్లి సర్కిల్ సూప ర్వైజర్ పారుపల్లి లక్ష్మి సత్క రించారు.స్వీట్ బాక్స్, ప్రశంస పత్రం అందజేశారు.జన్మించిన ఆడబిడ్డలకు దుస్తులను సైతం అందజేశారు.ఆడపిల్లలను ప్ర తి తల్లిదండ్రులు మగ పిల్లలతో సమానంగా పెంచాలని,వారికి సమాన హక్కులు కల్పించాల ని కోరారు.ఆడపిల్లలను పుట్ట నిద్దాం,చద వనిద్దాం, ఎదగని ద్దాం అన్నారు.సమాజంలో ఆడపిల్లల అభివృద్ధి, సంక్షేమా నికి ప్రతి ఒక్కరూ పాటుపడాల ని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పి.లక్ష్మి, పంచా యతీ కార్యదర్శి నరసింహ, ఏఎన్ఎంలు రమణ, ఉష, అం గన్వాడీ టీచర్లు డి.వసంత, దుగ్గి పాపారాణి, పిడమర్తి ఉపేంద్రమ్మ,వై.జ్ఞానమ్మ, ఎస్. సత్యవతి,ఏ నిర్మల, లక్ష్మి, స్వరూప, మహిళలు,తల్లు లు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి బ్యాంక్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మున్సిపాల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్



వైరా,ఏప్రిల్09,ప్రభాతవార్త

వైరాలోని పాత బస్టాండ్ వద్ద పెట్రోల్ బంక్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన భద్రాద్రి బ్యాంకు ప్రారంభం బుధవారం జరిగింది. ఈ ప్రారంభం కార్యక్రమంలో వైరా మున్సి పాల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు నిర్వాహకులు జైపాల్‌ను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి నాగి, గ్రంధి ప్రవీణ్‌కుమార్, రాము, రవి, పెనుగొండ ఉపేందర్, మిట్టపల్లి రాఘవరావు, గజ్జల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రజెండా పూర్వవైభవం కోసం పాటుపడదాం..

కొణిజర్ల ఏప్రిల్ 09 ప్రభాతవార్త:



అమరజీవి దొడ్డపనేని రామయ్య సతీమణి సీతమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందిన విషయం విదితమే.. ఈసందర్భంగా గ్రామ శాఖ కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన సంస్మరణ సభ మండల నాయకులు వడ్లమూడి నాగేశ్వరరావు అధ్యక్షతన బుధవారం జరిగింది. ముందుగా సీతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు మండల సీనియర్ నాయకుడు కొప్పుల క్రిష్టయ్య లు మాట్లాడుతూ జిల్లాలోనే పార్టీ బలమైన గ్రామాల్లో నేటికీ సీంగరాయపాలెం గ్రామం బలంగా ఉంది అనడానికి నాడు సీతమ్మే నని కొనియాడారు.సీతమ్మ భర్త రామయ్య సర్పంచ్ గా పార్టీ నాయకుడిగా ఉన్న సమయంలో సీతమ్మ ఇంటికి వచ్చిన నాయకులు కార్యకర్తలకు మంచి సహకారాన్ని అందించేదన్నారు.సీతమ్మ బాటలో పయనించి గ్రామంలో సీపీఎం పార్టీ కి పూర్వవైభవం కోసం పాటపడాలని వారు సూచించారు.అదేవిధంగా దేశంలో మోడీ అనుసరిస్తున్న మత రాజకీయాలు చేస్తూ నిత్యవసర సరుకుల ధరలు పెంచుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ లకు అమ్ముకుంటూ దేశాన్ని తిరోగమనం లోకి తీసుకుపోతున్న బిజెపి ఆర్ఎస్ఎస్ విధానాలను ఐక్యంగా కలిసి అడ్డుకుందామన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలపై పోరాడే కమ్యూనిస్టు లకు ప్రజలు ప్రత్యక్షంగా పరోక్షంగా అండగ నిలవాలన్నారు.ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ తాళ్లపల్లి క్రిష్ణ సుంకర సుధాకర్ మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు వైరా టౌన్ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు డివిజన్ నాయకులు బోయినపల్లి శ్రీనివాస్ రావు మండల కమిటీ సభ్యులు షేక్ అఫ్జల్ కట్టా రాంబాబు జొనెబోయిన అంజయ్య డివైఎఫ్ఐ నాయకులు రోషన్ బేగ్ గ్రామ శాఖ కార్యదర్శి మిద్దె రామారావు సొసైటీ డైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య అన్నారావు వెంకటేశ్వర్లు ఐద్వా జిల్లా నాయకురాలు తాళ్లపల్లి విజయ మాజీ ఎంపీపీలు వడ్లమూడి ఉమారాణి బొంతు సమత గుడిమెట్ల రజిత మోహన్ రావు బీఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు ఆనుమోలు క్రిష్ణప్రసాద్ మట్టా వెంకటేశ్వర్లు పాసంగులపాటి శ్రీనివాస్ రావు ఆనుమోలు శ్రీనివాస్ రావు రావుల వెంకయ్య వడ్లమూడి మధు నల్లమోతు నాగేశ్వరరావు తీగల వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించాలి

తల్లాడ, ఏప్రిల్ 09, ప్రభాతవార్త



బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం మండల అధ్యక్షుడు చల్లా నాగులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి బూత్ స్థాయిలో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని, ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవతి వెంకట రామారావు, గాదె కృష్ణారావు, పులి వెంకటేశ్వర్లు, మల్లీదు వెంకటయ్య, బుద్ధగిరి రామారావు, రాయల రమేష్, చల్లా నరేష్, సాయి చంద్ తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి సిబ్బంది చేయూత

తల్లాడ, ఏప్రిల్ 09, ప్రభాతవార్త

ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన కానిస్టేబుల్ బండి కృష్ణ కుటుంబ సభ్యులకు ఆ బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుళ్ళు రూ. 2 లక్షల నగదు సేకరించి కుటుంబ సభ్యులకు అందజేశారు. రెబ్బవరంకు చెందిన బండి కృష్ణ నేలకొండపల్లి కానిస్టేబుల్ గా పనిచేస్తూ మృతిచెందగా ఆ బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ బానోతు బాలాజీ, రామకృష్ణ, లక్ష్మా, కృష్ణ, నరేష్, ఏ. శ్రీను, గోపాల్‌లతో పాటు మరికొందరు రూ. 2 లక్షల నగదును కృష్ణ కుటుంబానికి అందజేసి, తమ ఔదార్యం చాటుకున్నారు.






### కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## పోషణ అభియాన్ పై అవగాహన

- బాలింతలకు అవగాహన కల్పిస్తున్న అంగన్వాడి టీచర్

కారేపల్లి,ఏప్రిల్ 9 ప్రభాతవార్త:



గర్భిణీలు పోషకాహారం తీసుకోవడంతో పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యకరంగా ఉంటారని,పోషకాహార లోపం పిల్లలకు శాపం కాకూడదని అంగన్వాడి టీచర్ రఘుపతి అన్నారు.పోషణ పక్షం కార్యక్రమాల్లో భాగంగా మండల పరిధిలోని కారేపల్లి బీసీ కాలనీ ప్రాంతంలోని అంగన్వాడీ సెంటర్లో బుధవారం పోషణ పక్షంలో భాగంగా వెయ్యి రోజుల ప్రాముఖ్యతను తల్లులకు వివరించారు.వెయ్యి రోజులు అంటే ఒక స్త్రీ గర్భం దాల్చినప్పటి నుండి బిడ్డకు రెండు సంవత్సరాలు పూర్తయ్యేంత వరకు ఉన్న సమయాన్ని వెయ్యి రోజులు అంటారన్నారు. ఈ వెయ్యి రోజుల్లో గర్భిణీ సరైన పోషకాహారం తీసుకుని,పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు పట్టించడం,ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే పట్టడం ఆరోగ్యకరమన్నారు.ఆరు నెలలు నిండిన తర్వాత తల్లిపాలను కొనసాగిస్తూ అనుబంధ పోషకాహారం మొదలుపెట్టాలన్నారు.వయసుకు తగ్గ ఆహారం పెడుతూ శిశువుకు రెండు సంవత్సరాలు పూర్తయ్యేంత వరకు ఎటువంటి అనారోగ్యాలు దరిచేరకుండా తల్లులు చూసుకోవాలన్నారు. సరైన పౌష్టికాహారం అందించడం ద్వారానే బాలింతలకు,పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది శోభ,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవానికి కార్యకర్తలు తరలిరావాలి: మాజీ ఎమ్మెల్యే సండ్ర

తల్లాడ, ఏప్రిల్ 09, ప్రభాతవార్త



టీఆర్ఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హన్మకొండలో జరిగే సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమం విజయవంతం కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ఆర్టీసి బస్సులు, ప్రైవేట్ బస్సుల ద్వారా హన్మకొండ చేరడం కోసం ఏర్పాట్లు చేసిందని మండలం నుండి అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆ రోజు ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దొడ్డా శ్రీను, డి. వెంకటలాల్, దిరిశాల దాసూరావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, జివిఆర్, ముచ్చా మురళి, బద్దం కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్యం కోసం మెరుగైన వైద్య సహాయం అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి**

**- పెనుబల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే**

*పెనుబల్లి, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రి లో మెరుగైన వైద్య సహాయం అందిస్తుందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మండల కేంద్రమైన పెనుబల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఎమ్మెల్యే బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెనుబల్లి హాస్పిటల్ లో ల్యాబ్ అండ్ ఎక్స రే రూమ్, ఓపీ, ఇన్ పేషంట్స్ ను పరిశీలించారు. పెనుబల్లి హాస్పిటల్ రికార్డ్స్ పరిశీలించి, హాస్పిటల్ డాక్టర్స్, సిబ్బంది తో హాస్పిటల్ వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పెనుబల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో హాస్పిటల్ డెవలప్మెంట్ గురించి కమిటీ సభ్యులతో పలు సూచనలు, సలహాలు తెలుసుకున్నారు. మెడికల్ ఆఫీసర్ కిరణ్ కుమార్ ప్రస్తుత హాస్పిటల్ వివరాలు కమిటీకి తెలియజేసి, పెనుబల్లి ఆసుపత్రి లో గల సమస్యలు గురించి ఎమ్మెల్యేకి, డెవలప్మెంట్ కమిటీ కీ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెనుబల్లి ఆసుపత్రి పరిసరాలలో ఆహ్లాద కర వాతావరణం ఏర్పాటు చేయాలని, ఆసుపత్రి బిల్డింగ్ మీద వున్న చెట్లు తొలిగించాలని, ఆసుపత్రి చుట్టూ గోడ నిర్మించాలని, వాటర్ ట్యాంక్ ఏర్పాటు గురించి, ఐఓ వాటర్ ప్లాంట్, ఆసుపత్రి చుట్టూ సోలార్ లైట్స్, సెక్యూరిటీ సిబ్బంది, ఆధునిక వైద్య పరికరాలు, డయాలిసిస్ సెంటర్ ఏర్పాటు, నూతన డాక్టర్స్ అవసరం



గురించి కమిటీ తో చర్చించి త్వరలో ఇవ్వన్నీ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు బట్టి, తుమ్మల, పొంగులేటి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజ నరసింహ సహకారం తో ఏర్పాటు చేసుకుందాం అని హామీ ఇచ్చారు. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షలు అందిస్తున్న ముఖ్య మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్ ప్రతాప్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బుక్కా కృష్ణవేణి, లైన్స్ క్లబ్ అధ్యక్షులు పొట్లపల్లి వెంకటేశ్వరరావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్, హాస్పిటల్ డాక్టర్స్, సిబ్బంది, సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, పెనుబల్లి వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక ఎన్ఎస్‌యుఐ

**- ఆవిర్భావ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట**

*సత్తుపల్లి ఏప్రిల్ 9 ప్రభాతవార్త :*



కాంగ్రెస్ పార్టీ అనుబంధం ఎన్ఎస్ యు ఐ విద్యార్థి సంఘం ఆయుర్భావ దినోత్సవ వేడుకలు సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ ఆ సంఘం అధ్యక్షులు సందీప్ గౌడ్ మండల సంఘం అధ్యక్షుడు దోమ దీపక్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా క్యాంపు కార్యాలయం నుంచి పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ నివాసం వరకు ఆ సంఘ నాయకులు సందీప్ గౌడ్ దోమ దీపక్ ఆధ్వర్యంలో మోటర్ సైకిల్ ర్యాలీతో నినాదాలు చేస్తూ పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. అనంతం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు రాష్ట్ర



కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానందులు జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి ఎన్ ఎస్ యు ఐ నాయకులకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడానికి అహర్నిశలో కృషిచేసిన వారిలో ఎన్ఎస్ యుఐ నాయకులు కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగ వారు అన్నారు. ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి విభాగంలో ఉంటూ నేడు ఎందరో ఎన్నో ఉన్నతమైనటువంటి పదవుల్లో ఉన్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే దంపతులు అన్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా, ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కన్నీగంటి లోకేష్, జొన్నలగడ్డ రాజు, జొన్నలగడ్డ వంశీ, తేజా, రాజా, ప్రశాంత్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# గర్భిణీలు బాలింతలపై జాగ్రత్తలు తీసుకోండి

**- పోషన్ పక్వాడ లో... మహాలక్ష్మీ**

*సత్తుపల్లి ఏప్రిల్ 9 ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అయ్య గారిపేట సెక్టార్ ఐదో సెంటర్లో బుధవారం సూపర్వైజర్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సూపర్వైజర్ మహాలక్ష్మి మాట్లాడుతూ వెయ్యి రోజులు యొక్క ప్రాధాన్యత,గర్భిణీ దాల్చిన దగ్గర్నుంచి మహిళ డెలివరీ అయ్యేంతవరకు బాలింత తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలు వివరించడం జరిగింది. రెండేళ్ల వరకు తల్లిపాలు బిడ్డకు అందించాలని తల్లిపాల యొక్క ప్రాముఖ్యతపై వివరించారు. అలాగే శ్యామ్, మామ్, పిల్లలు ప్రతి నెల బరువులు తుసి బలహీనతగా ఉన్న వారిని గుర్తించి వారికి బలమైన ఆహారం. అందించాలని మహాలక్ష్మి సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శారా రాణి ఏఎన్ఎం తాయమ్మ అంగన్వాడీ టీచర్లు స్వాతి రాధా భారతి రమాదేవి రామ తునిషా ఆశా వర్కర్లు సుజాత మేరా బి తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ సర్పంచ్ నందిగామ ప్రసాద్

*కల్లూరు, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:*



కప్పల బంధం ఎస్సీ కాలనీ లో మంగళవారం సాయంత్రం వచ్చిన గాలి వాన బీభత్సానికి కొన్ని నిరుపేద కుటుంబాల నివాసముంటున్న రేకుల షెడ్డులు గాలికి విరిగిపోవటం లేచి పడిపోగా విషయాన్ని తెలుసుకున్న మాజీ సర్పంచ్ నందిగామ ప్రసాద్ వారి కుటుంబాల పరామర్శించి వెంటనే సంబంధిత ఎమ్మార్వో, ఆర్డీవోకు తెలిపారు. అదేవిధంగా నష్టపోయిన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం చే సాయం అందించాలని అదేవిధంగా నష్టపోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇల్లు కూలిపోయిన బాధితులు బసవయ్య, రాయల కృష్ణ, దాసరి చిన్న శ్రీను లకు వీరికి వెంటనే ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# సత్తుపల్లి వార్త

## జేవిఆర్ఓసిని తనిఖీ చేసిన సింగరేణి డైరెక్టర్

**- బొగ్గు ఉత్పత్తి రవాణాపై చర్చించిన డైరెక్టర్**

*సత్తుపల్లి ఏప్రిల్ 9 ప్రభాతవార్త :*



కొత్తగూడెం సింగరేణి ఏరియా పరిధిలోని సత్తుపల్లి జేవిఆర్ఓసి సిహెచ్పిని సింగరేణి డైరెక్టర్ (ఈ ఎం)డి. సత్యనారాయణ రావు బుధవారం తనిఖీ చేయడం జరిగింది. అనంతరంబొగ్గు ఉత్పత్తి మరియు రవాణా పై సంబంధిత అధికారులతో డైరెక్టర్ సత్యనారాయణ రావు సమీక్షించడం జరిగింది. అలాగే కోల్ రిసీవింగ్ కాంప్లెక్స్ వద్ద డంపర్స్ నుండి బొగ్గు అన్లోడింగ్ చేస్తున్నప్పుడు దుమ్ము, ధూళి లేవకుండా బొగ్గు డంపర్స్ లో నింపుతున్నప్పుడే తడపాలని తద్వారా అన్లోడ్ చేస్తున్నప్పుడు దుమ్ము ధూళి లేవకుండా ఉంటదని తెలియజేశారు. ప్రైమరీ కోల్ క్రషర్ ఏరియాను తనిఖీ చేసి జె.వి.ఆర్ సిహెచ్పి లోని డిశ్చార్జ్ పాయింట్లను, సైలో బంకర్ ను తనిఖీ చేసి అక్కడనుండి దుమ్ము ధూళి నీ రాకుండా ఎలా అరికట్టాలో సంబంధిత అధికారులకు డైరెక్టర్ సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎం(సివిల్) టి.సూర్యనారాయణ, జిఎం (సి.హెచ్.పి) తిరుమలరావు, ఎస్ ఓ టు డైరెక్టర్ (ఈ ఎం) కె.వి. రావు, ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, జెవిఆర్ సి.హెచ్.పి ఇంచార్జ్ కే.సోమశేఖర్, జేవిఆర్ఓసి ప్రాజెక్ట్ ఇంజనీర్ డి. శ్రీనివాసరావు, మేనేజర్ జే.వి.ఆర్. ఓసి రాజేశ్వరరావు, డీజీఎం(ఏరియా వర్క్ షాప్) టి. శ్రీకాంత్, డిజిఎం (ఫారెస్ట్) హరి నారాయణ, ఎస్ఈ (సి.హెచ్.పి) కార్పొరేట్ కేశవ రావు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ యు.అభిలాష్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి క్వార్టర్స్ కు భద్రత కల్పించండి

**- ఏఐటీయూసీ నాయకులు**

*సత్తుపల్లి ఏప్రిల్ 9 ప్రభాతవార్త :*

సత్తుపల్లి నందు సింగరేణి కంపెనీ కార్మికులకు నిర్మించిన కాలనీ లో మంగళ వారం అర్ధరాత్రి సమయంలో దొంగల సృష్టించిన అలజడితో కార్మికుల కుటుంబాలు భయభ్రాంతులకు గురి అయినారు. కార్మికులు ఎండ అనక వాన అనక కష్టపడి కూడబెట్టిన సొమ్ములను దొంగల పాలు అవడంపై విషాదఛాయలు అమలుకు న్నాయి. దీనిపై కార్మిక కుటుంబాలను గుర్తింపు సంఘం నాయకులు పరామర్శించిన తరువాత కాలనీ నందు సెక్యూరిటీ లేకపోవడం మూలానే ఈ సంఘటనకు కారణం అయిందని తెలిపారు. కాలనీ నందు ఒక ప్రక్క అడవి, ముందు వైపు స్మశాన వాటిక, వెనుక ప్రక్క చెరువు, ఇంకొక ప్రక్క కొమ్మేపల్లి వారి ఇళ్లు ఇటువంటి నైసర్గక స్వరూపం కలిగిన కాలనీ నందు గత రెండు సంవత్సరాల నుండి సెక్యూరిటీ పెట్టమని అడుగుతున్న ఈ రోజు వరకు కూడా సెక్యూరిటీ ఇవ్వక పోవడం మూలానే ఇటువంటి దుర్ఘటన జరిగిందని గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు అభిప్రాయ పడ్డారు. ఇప్పటికైన యాజమాన్యం సత్తుపల్లి కాలనీ నందు వెంటనే సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి సముద్రాల సుధాకర్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం నందు ఉపాధ్యక్షులు దారా భీమయ్య, బ్రాంచి జాయింట్ కార్యదర్శి భరణి, జెవిఆర్ పిట్ కార్యదర్శి నరసింహారావు, సహాయ పిట్ కార్యదర్శి బరిగల శేఖర్, బ్రాంచి కౌన్సిల్ ప్రధాన మెంబర్స్ బుగ్గ సుధాకర్ , బ్రాంచి కౌన్సిల్ మెంబర్స్ రొంటాల సురేష్, తిరుపతి, దాసరి రాంచందర్, తిరుపతి, బద్దం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రోశయ్య నియామకం

## -మొగరపు రోశయ్యకు ఘనంగా సన్మానం

నేలకొండపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:



తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నేలకొండపల్లి గ్రామంకు చెందిన యాదవ సంఘం కోశాధికారి మొగరపు రోశయ్య యాదవ్ నియామకమైనారు. ఈ మేరకు బుధవారం నేలకొండపల్లి నందు మొగరపు రోశయ్యకు తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఊడుగుల ఐలేష్ యాదవ్ నియామకపు పత్రాన్ని అందచేసారు. తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకమైన మొగరపు రోశయ్యను పలువురు యాదవ సంఘం నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఊడుగుల ఐలేష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు యాదవులను ఐక్యం చేస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసేందుకే యాదవ హక్కుల పోరాట సమితి ఏర్పాటు అయ్యిందన్నారు. యాదవ సమాజాన్ని అభివృద్ధి చేసుకుంటూ బలమైన నాయకత్వాన్ని తయారు చేసుకునేందుకు ముందుకు సాగాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియామకమైన మొగరపు రోశయ్య మాట్లాడుతూ తన పై ఎంతో నమ్మకంతో ఇంతటి బాధ్యతలను అప్పగించిన తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఊడుగుల ఐలేష్ యాదవ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజులలో యాదవ సమాజాన్ని రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చేసేందుకు తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా, మండల నాయకులు చిన్నబోయిన మల్లయ్య , మారుతి శ్రీను, లిక్కి హనుమంతరావు, వెంకయ్య, లింగస్వామి, రమేష్ తదితరులు

# రేషన్ కార్డులలోని లోపాలను తప్పులను వెంటనే సరి చేయాలి

## - సిపియం మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి డిమాండ్

నేలకొండపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:



పేదలకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కోసం ప్రభుత్వం చేపట్టిన దరఖాస్తుల ఆన్లైన్ నమోదులో జరిగిన లోపాలను, తప్పులను వెంటనే సరి చేయాలని నేలకొండపల్లి మండల సిపియం కార్యదర్శి కె.వి.రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నేలకొండపల్లి లోని సిపియం కార్యాలయం నందు స్థానిక విలేకరులతో కెవి రామిరెడ్డి మాట్లాడుతూ దశాబ్ద కాలానికి పైగా రేషన్ కార్డులు లేక పెద్ద కుటుంబాల నుండి చిన్న కుటుంబాలుగా ఏర్పడిన అనేక మంది అర్హత కలిగిన లబ్ధిదారులు ప్రజాపాలనలో ధరఖాస్తులు చేసుకున్నారన్నారు. ధరఖాస్తుల ఆన్లైన్ నమోదులో సంబంధిత అధికారులు, సిబ్బంది చేసిన పొరపాట్లు, తప్పుల వలన కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ తప్పుల తడకగా మారిందని ఆయన విమర్శించారు. నేలకొండపల్లి మండల వ్యాప్తంగా ఉన్న 41 రేషన్ షాపులకు గాను 18 రేషన్ షాపులు మాత్రమే స్థానిక ఆర్‌ఐ లకు ఇచ్చిన ఫోన్ యాప్ ద్వారా లాగిన్ అవుతున్నాయని ఇంకా 23 షాపులు లాగిన్ అవ్వాల్సి ఉందన్నారు. లాగిన్ అయిన షాపులలో కూడా అనేక తప్పులు దొర్లడంతో లబ్దిదారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆయన చెప్పారు. నూతనంగా వచ్చిన రేషన్ కార్డులో భార్య భర్తల పేర్లు మాత్రమే ఉండి వారి పిల్లల పేర్లు యజమాని తల్లిదండ్రుల కార్డులలో రావడం అధికారుల వైఫల్యానికి అద్దం పడుతుందన్నారు. కొత్తగా వచ్చిన రేషన్ కార్డులో తప్పులు దొర్లడంతో తమకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తిస్తాయో లేదోనని లబ్ధిదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. పదేళ్లకు పైగా ప్రభుత్వం నుండి ఎటువంటి సంక్షేమ పథకాలు నోచుకోక తీవ్ర ఇబ్బందులు పడ్డామని నేడు అధికారులు, సిబ్బంది వైఫల్యంతో రేషన్ కార్డులో నెలకొన్న తప్పులు వల్ల కూడా అవస్థలు పడాల్సి వస్తుందని లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారని ఆయన చెప్పారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే జోక్యం చేసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందేలా చూడాలని, రేషన్ కార్డులలో మార్పులు, చేర్పుల కోసం ధరఖాస్తు చేసుకున్న వారికి కూడా ఎటువంటి తప్పులు లేకుండా సరి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సిపియం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపియం నాయకులు ఏటుకూరి రామారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచిలో ఘనంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీ





కూసుమంచి, ఏప్రిల్ 9 (ప్రభాతవార్త) :

మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ బీరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హాజరై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి కూసుమంచి చౌరస్తా వరకు జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ నినాదాలతో భారీర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్ ను అవమానిస్తుందని, దేశంలోని విద్యా వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ, సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన బాబా సాహెబ్ అంబేద్కర్ లను బీజేపీ, ఆర్ఎస్ఎస్ అవమానపరుస్తున్నాయని మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అన్నారు. మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ నిర్వహిస్తుందన్నారు. ఈ పాదయాత్ర ద్వారా రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకి తెలియజేయడంతో పాటు మహనీయులను స్మరించేందుకు వారు చేసిన సేవలను నేటి తరానికి తెలియజేయపరిచే ఉద్దేశంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మట్టె గురవయ్య, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ బీరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, జిల్లా నాయకులు మంకెన వాసు, బండారుపల్లి శ్రీనివాస్, బెల్లంకొండ శరత్, దామోదర్ రెడ్డి, పెండ్ర అంజయ్య, మహమ్మద్ రఫీ, జర్పుల శ్రీనివాస్, అంబాల లింగయ్య, గుండా భూపాల్ రెడ్డి, ముద్రబోయిన సత్యనారాయణ, బయ్య వినయ్, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# వాసవీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం

కూసుమంచి, ఏప్రిల్ 9 (ప్రభాతవార్త) :



వాసవి క్లబ్బులు ఎల్లప్పుడూ సామాజిక సేవా కార్యక్రమాలలో ముందు వరుసలో ఉంటాయని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ ఆఫీసర్ గుమ్మడవెల్లి శ్రీనివాసరావు అన్నారు. కూసుమంచి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వాసవి యూత్ క్లబ్ నకరికంటి జనార్దన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వేసవి కాలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం కోసం వచ్చే మండల ప్రజల దాహార్తిని తీర్చడానికి వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షణీయమని అన్నారు. చలివేంద్రం నిర్వహణలో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొత్తూరు కిషోర్, రీజియన్ ఛైర్ పర్సన్ కొత్త రమేష్, డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ ఆఫీసర్ అర్వపల్లి రామకృష్ణ, రీజియన్ సెక్రటరీ బోనగిరి యుగంధర్, జోన్ ఛైర్ పర్సన్ కందిబండ వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ పెద్దలు అర్వపల్లి సత్యనారాయణ, వాసవి క్లబ్ అధ్యక్షులు కరికంటి జనార్దన్, కార్యదర్శి బౌవిరిశెట్టి పూర్ణచంద్రరావు, కోశాధికారి గుడిపాటి రామ్మూర్తి, వైద్యాధికారి సాయికుమార్, హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల పుడితే అదృష్టంగా భావించి, గౌరవిద్దాం

## -మండల స్పెషలాఫీసర్ రవికుమార్, ఎంపిడివో యం.యర్రయ్య వెల్లడి

నేలకొండపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:



సమాజంలో ఎవ్వరికైనా సరే, ఏకులమైనా, మతమైనా ఆడపిల్ల పుడితే అదృష్టంగా భావించి, ఆదరించడమే కాక, ఆడపిల్ల మనింటి మహలక్ష్మిగా గౌరవించి చదివించి, సమాజంలో గుర్తింపు పొందేలా చూడాలని నేలకొండపల్లి మండల స్పెషలాఫీసర్ రవికుమార్, స్థానిక ఎంపిడివో యం.యర్రయ్య వెల్లడించారు. సుర్దేపల్లి ఎస్సీ కాలనీ నందు 'మాఇంటి మణిదీపం' కార్యక్రమంలో భాగంగా బుధవారం జన్మించిన బాలిక తల్లిదండ్రులను వారు శాలువాలు కప్పి సన్మానించి, స్వీట్లు, పూలబొకేలను అందచేసారు. ఈ సందర్భంగా మండల స్పెషలాఫీసర్ రవికుమార్, ఎంపిడివో యం.యర్రయ్య మాట్లాడుతూ సమాజంలో స్త్రీని గౌరవించి దేవతలాగా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఎంతో ఉందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపివో, సూపర్‌వైజర్స్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోటెత్తిన 'యర్రా' దండు -శ్రీకాంత్ అంతిమయాత్రకు వేలాది జనం

-హాజరైన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గం..
-పోలిట్‌బ్యూరో సభ్యుడు అరుణ్‌కుమార్ నివాళి
- పాడె మోసిన అరుణ్, పోతినేని, నున్నా
-సంతాప సభలో శ్రీకాంత్ ఔన్నత్యాన్ని స్మరించుకున్న నేతలు







ఖమ్మం, ఏప్రిల్ 9, ప్రభాత వార్త : ఖమ్మం నగరం ఎరుపుమయమైంది. సీపీఐ(ఎం) అఖిల భారత 24వ మహాసభలకు ప్రతినిధిగా హాజరై ఆకస్మికంగా మృతి చెందిన యర్రా శ్రీకాంత్‌కు బుధవారం అంతిమ వీడ్కోలు పలికారు. వేలాదిగా జనం తరలివచ్చారు. పార్టీ శ్రేణులు సైతం భారీగా కదలివచ్చారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు హాజరయ్యారు. శ్రీకాంత్ భౌతికకాయంపై సీపీఐ (ఎం) పోలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.అరుణ్ కుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో శ్రీకాంత్ పాడెను అరుణ్‌కుమార్, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు మోశారు. శ్రీనివాసనగర్‌లోని శ్రీకాంత్ నివాసగృహం నుంచి మొదలైన అంతిమ యాత్ర త్రీటౌన్ వ్యాప్తంగా తిరిగి కాల్వొడ్డులోని వైకుంఠ ధామంలో కుటుంబ సభ్యులు అంతిమ సంస్కారాలు నిర్వహించారు. దీనికి ముందు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన శ్రీకాంత్ స్వగృహం అక్షయ రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన సంతాప సభలో నేతలు మాట్లాడారు. శ్రీకాంత్ ఔన్నత్యాన్ని చాటుతూ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని ఆర్.అరుణ్‌కుమార్ పిలుపునిచ్చారు. మహాసభలకు ప్రతినిధిగా హాజరైన శ్రీకాంత్‌తో 4 వ తేదీ ఉదయం తాను మాట్లాడానని, ఎంతో కలుపుగోలుగా వ్యవహరించేవారని గుర్తు చేసుకున్నారు. ఖమ్మం జిల్లాలో విద్యార్థి ఉద్యమాభివృద్ధికి సైతం తోడ్పడ్డారని తెలిపారు. తాను ఎస్.ఎఫ్.ఐ.ఆలిండియా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు సీపీఐ (ఎం) ఖమ్మం పట్టణ కార్యదర్శిగా ఉన్నప్పటి నుంచీ శ్రీకాంత్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని స్మరించుకున్నారు.

### సీపిఎం అంటేనే 'యర్రా' కుటుంబం: తమ్మినేని

సీపీఐ (ఎం) అంటేనే 'యర్రా' కుటుంబం.. 'యర్రా' కుటుంబం అంటేనే అంటేనే సీపీఐ (ఎం) అనే రీతిలో ఆ కుటుంబం పార్టీతో పెనవేసుకుందని పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. దేశాన్ని మతోన్మాద ప్రభావం నుంచి రక్షి ంచాలని.. ఆలిండియా మహాసభ దిశా నిర్దేశం చేసిందన్నారు. వామపక్షాలను బలోపేతం చేయటం ద్వారానే అది నెరవేరుతుందని భావిస్తున్న దశలో శ్రీకాంత్ లాంటి పోరాటయోధుడు మన నుంచి దూరం కావడం బాధాకరమన్నారు. మతోన్మాదంపై మహాసభ



తీర్మానంపై చర్చల్లోనూ శ్రీకాంత్ పాల్గొన్నారని గుర్తు చేశారు. కమ్యూనిస్టు ఉద్యమంపై తాత్కాలికంగా ఆకర్షణ తగ్గుతున్న ప్రస్తుత తరుణంలో కర్తవ్యాలను ముందుకు తీసుకెళ్ళాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఇలాంటి సమయంలో మహాసభల డెలిగేట్‌గా హాజరై చనిపోయిన శ్రీకాంత్ స్ఫూర్తితో కర్తవ్యాలను ముందుకు తీసుకెళ్ళాల్సిన అవసరముందన్నారు. శ్రీకాంత్‌తో పాటు ఆయన భార్య యర్రా సుకన్య, పిల్లలు కుటుంబం అంతా పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పనిచేస్తున్నారని తెలిపారు.

రాష్ట్ర కార్యదర్శి కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ...అన్ని వర్గాల కోసం పనిచేసిన నాయకుడు అటువంటి మరణం తీరని లోటని చెప్పారు. తమతో పాటు మహాసభలకు వచ్చి ప్రతినిధుల సమావేశంలో పార్టీ పెంపు కోసం ఎలాంటి చర్యలు చేపట్టాలో సూచించి చేతిలో చెయ్యేసి మాట్లాడిన శ్రీకాంత్ గంటల వ్యవధిలోనే చనిపోవడం బాధాకరమని పేర్కొన్నారు. శ్రీకాంత్ మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.

### పెద్దన్నలాగా భావించాం: ఎంపీ వద్దిరాజు

యర్రా శ్రీకాంత్ అన్నను పెద్దన్నలాగా భావించామని, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు. అటువంటి నేతను కోల్పోవడం బాధాకరమన్నారు.

### ఉద్యమ సైనికునిలా పనిచేశారు : సాయిబాబ



ం శ్రీకాంత్‌తో తనకున్న జ్ఞాపకాలు మర్చిపోలేనివని సీపీఐ(ఎం) కేంద్ర కమిటి సభ్యులు ఎం.సాయిబాబు అన్నారు. ఎవరు ఏది అడిగినా కాదనలేని మనస్తత్వం శ్రీకాంత్‌దన్నారు.

### సొంత అన్నను కలిసినట్లే ఉండేది : బి.వెంకట్

శ్రీకాంత్‌ను కలిస్తే సొంత అన్నను కలిసినట్లే ఉండేదని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ స్పష్టం చేశారు. శ్రీకాంత్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వై.వెంకటేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావుమాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్‌రావు,సిపిఐ నేత బాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, బండారు రవికుమార్, ప్రభాకర్, యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, మచ్చా వెంకటేశ్వర్లు, బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.జె.రమేష్, అన్నవరపు కనకయ్య, అన్నవరపు సత్యనారాయణ, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు, రాష్ట్ర నాయకురాలు ఝాన్సీ, వై.విక్రమ్, యర్రా శ్రీనివాసరావు, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, బండి పద్మ, మాదాపూర్ డీఎస్పీ, శ్రీకాంత్ చిన్ననాటి మిత్రుడు పద్మనాభుల శ్రీనివాసరావు, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావీద్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి మెంతుల శ్రీశైలం, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ హన్మంతరావు, తల్లాడ రమేష్, ఆత్మ చైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, పార్టీ సీనియర్ నాయకులు పి.సోమయ్య, బుగ్గవీటి సరళ, ఎం.సుబ్బారావు, శ్రీకాంత్ మిత్రులు కె.హిమబిందు, గోళ్ళపాడు మాజీ సర్పంచ్ మద్ది వీరారెడ్డి, పారా నాగేశ్వరరావు, టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పొగబారుతున్న బతుకులు

**ప్రజల ప్రాణాలతో ఇటుక బట్టీల చెలగాటం**

**నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం**

**యదేచ్ఛగా కలప సేకరణ**

**వాల్టా చట్టానికి తూట్లు**

**ఉచిత విద్యుత్‌నీ వాడుతున్నారా**

**అధికారుల మొద్దునిద్ర**

కారేపల్లి-ప్రభాతవార్త

ఇటుక బట్టీలు పేట్రేగిపోతున్నాయి. పెద్దసంఖ్యలో పేరుకుపోతున్న వీటినుంచి భారీగా పొగలు సెగలు కక్కుతున్నా.,దీనివల్ల ప్రజారోగ్యం పాడైపోతున్నా సంబంధిత అధికార గణం మొద్దునిద్ర నటిస్తున్నది. ఒక్కడు పట్టించుకోడు. రహదారి వెంబడి ప్రయాణించే వారికి దారి కనిపించక నానా అవస్థలు పడుతున్నారు. ఈ నిర్వహణ అనేక చట్టాలతో ముడి పడి ఉంటుంది. ముందుగా ఆంధ్రప్రదేశ్ వాటర్, ల్యాండ్, అండ్ ట్రీస్ ఏక్ట్, దీన్నే "వాల్టా-2002" చట్టం అంటాం. దీనిప్రకారం ఎక్కడైనా ఎవరైనా బోరుబావులు తవ్వాలంటే కఠిన ఆంక్షలున్నాయి. జిల్లా స్థాయి జియాలజీ విభాగం చేత సర్వే చేయించుకుని అక్కడ బావి నిర్మాణానికి గల అవకాశాలను, అలానే సమీపంలోని బోర్లు ఎంత దూరంలో ఉన్నాయో చూసుకుని, ప్రతీ దానికీ మధ్య గరిష్ఠంగా 100



మీటర్లున్నట్లుగానూ నివేదిక తయారుచేయించుకుని అనుమతి పొందాలి. ఆ తర్వాత సంబంధిత మండల తహశీల్దార్ చేత రిజిస్టర్ చేయించడం అనివార్యం. తాగునీటి వనరులున్న ప్రదేశాల్లో ఆచితూచీ అనుమతులిస్తారు. రిగ్‌లు కూడా రిజిస్టర్ అయి ఉండాలి. ఇన్ని నియమాలుండగా ఇటుక బట్టీల వద్ద యదేచ్ఛగా బోరుబావులు తవ్వేసి విచ్చలవిడిగా నీటిని వాడేస్తున్నారు. ఖచ్చితంగా తెలియరాలేదు గానీ.,ఇక్కడ చేసేది వ్యాపారం.,కానీ పట్టాదారు పాస్‌పుస్తకాలను సాకుగా పెట్టి, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు కూడా పొంది ఉచిత విద్యుత్‌ని దోచేస్తున్నారనే ఆరోపణలూ లేకపోలేదు. అయితే ప్రతీ సర్వీస్‌నీ తరచి గమనిస్తే తప్ప అది ఖచ్చితంగా బయటకు రాదు. విద్యుత్ శాఖ వారు ఈ విషయంలో ధరోగా విచారణ చేయాల్సిన అవసరం ఉన్నది. కొందరు కిందిస్థాయి సిబ్బంది సహకారంతోనే ఈ తంతు నిర్విఘ్నంగా సాగుతున్నదనే అపవాదు కూడా లేకపోలేదు. అందువల్ల ఆ శాఖ అప్రమత్తం కావాలి. ఎందుకంటే ఉచిత విద్యుత్ తో లక్షల వ్యాపారం నిత్యం నడుస్తున్నది.

### కలప ఎక్కడిది

ఈ ఇటుక బట్టీలకు రోజూ టన్నుల కొద్దీ కలప కావాలి. అది ఎక్కడినుంచి సమకూరుతున్నదో విషయం బయటకు రావాలి. సమీప అటవీ సంపదని దోచుకుతింటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే నిజమైతే అటవీశాఖ పాత్రకూడా ఇందులో ఉన్నట్లే లెక్క. నిజం కాకపోతే బట్టీల వద్ద కనిపించే వేలటన్నుల లాట్లు ఎక్కడి నుంచి వస్తున్నాయో సంబంధిత యంత్రాంగం బాధ్యతగా తనిఖీలు నిర్వహించాల్సి ఉన్నది. అంతేకాదు ఇలాంటివి ఇంతపెద్దఎత్తున ఆర్డనైజ్డ్‌గా నడుపుతున్నప్పుడు గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఎంపిడిఓ, ఈఓఆర్‌డి ల ఎన్‌ఓసి తప్పని సరి. అది ఏరైతుకు సంబంధించిన భూమి, సర్వే నెంబరెంత, అందుకు అవసరమైన అంతేసి టన్నుల మట్టి ఎక్కడినుంచి తెస్తున్నారు, మైనింగ్ అనుమతులున్నాయా..,అనే కోణాల్లో పరిశీలన చేసి ఈ ఎన్‌ఓసి ఇస్తారు. కానీ అదేం ఉండదిక్కడ. కొందరు సిండికేట్‌గా తయారై ఎవరిష్టంవచ్చినట్లు వాళ్ళు బట్టీలు పెట్టేస్తున్నారు. ఇల్లందు నుంచి మహబూబాబాద్ వైపు వెళ్లే మార్గంలో అయితే అర్ధరాత్రి అపరాత్రి అనేలేదు. తెల్లార్లూ తిర్నాలే. విద్యుద్దీపాల కాంతిలో కోట్ల వ్యాపారం సాగుతుంది. ఇందులో ఎన్నింటికి అనుమతులున్నాయో, కలప సేకరణ ఎక్కడిదో, వ్యవసాయ కనెక్షన్ల కింద ఉచిత విద్యుత్‌ని పొందుతున్నది ఎందరో.,అంతా బయటకు రావాలి. రెవెన్యూ, పంచాయతీ, అటవీ శాఖలకూ ఇందులో వాటాలున్నాయా లేక కళ్ళుండీ అంధులుగా తయారయ్యారా అనేదీ తేలాలి.

# పోషణా పక్షం కార్యక్రమం విజయవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ప్రతీఅంగన్వాడీ కేంద్రంలో చేపట్టే పోషణ్ అభియాన్ కింద పోషణా పక్షం-2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పేర్కొన్నారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మహిళలు, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా అధ్యక్షతన ఐసీడీఎస్ సూపర్వైజర్‌లు, సీడీపీఓలకు పోషణ్ అభియాన్ పోషణా పక్షం-2025 కార్యకమంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీ నుంచి 22 వరకు ఈ పోషణ్ అభియాన్ పోషణా పక్షం 2025 కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోషణా పక్షం ప్రాముఖ్యతపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. 8 నుంచి 22 వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. దీనిపై యాక్షన్ ప్లాన్ రూపొందించాలని, గ్రామ, మండల స్థాయిలో సంబంధిత శాఖల సమన్వయంతో సమావేశాలు నిర్వహించాలని, ఇందులో భాగంగా అంగన్వాడీ చిన్నారుల బరువు, ఎత్తు కొలతలను పరిశీలించి, రోజూ వారీగా నివేదికను అందించాలని, గర్భిణీ స్త్రీల బరువులు తీయడం, తక్కువ బరువు ఉన్న పిల్లలను ఆర్బీఎస్కె బృందాలు గుర్తించాలని, తల్లిపాల విశిష్టత, రక్తహీనత, పిల్లలకు ఇచ్చే వ్యాక్సిన్ లపై సమావేశంలో చర్చించి, అవగాహన కల్పించాలని ఆదేశించారు. అలాగే ప్రతి అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు చేతుల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించి, అవగాహన కల్పించాలని, ప్రతి రోజూ పూర్తి నివేదికను సమర్పించాలని సూచించారు. ఆశాలు, ఏఎన్ఎంలు సామ్, మామ్ కింద ఉన్న చిన్నారుల ఇళ్లను సందర్శించి, పిల్లల తల్లిదండ్రులకు తాగునీరు, చేతుల శుభ్రత, పారిశుద్ధం, న్యూట్రిషన్ పై అవగాహన కల్పించాలన్నారు. రక్తహీనత పై మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యలక్ష్మి కింద బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించాలని, ఈ అంశాల మేరకు వ్యాయామం, పోషణ జాతర, పండ్లు, కూరగాయల దినోత్సవం, ర్యాలీ చేపట్టాలని, విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, అందుకు తగ్గట్లు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని, పిల్లల, మహిళా సంరక్షణపై అవగాహన కల్పించాలన్నారు. సెక్టార్ స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని, ఈ కార్యక్రమాన్ని వైద్య, విద్యా, ఆర్బీఎస్కేలు, పంచాయతీ కార్యదర్శులు అందరూ కలిసి సమన్వయంతో పని చేసి, ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని తెలిపారు. అనంతరం పోషణ్ అభియాన్ పోషణా పక్షం 2025 గోడ పత్రికలను సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అదే విధంగా పోషణపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్, డీఏఓ రామారావు నాయక్, డీఎస్ఓ విక్రమ్, డీఎంహెచ్ఓ మల్లిఖార్జున్ రావు, డీఈఓ రమేష్, డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీదేవి, ప్రోగ్రామింగ్ అధికారి రవీందర్ గౌడ్, పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ రాజశేఖర్ రెడ్డి, సిడిపిఓలు రమాదేవి, సత్యవాణి, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, పోషణ్ అభియాన్ సిబ్బంది, మిషన్ శక్తి జిల్లా కోఆర్డినేటర్ శారద, సిబ్బంది, ఆరోగ్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన డీజిల్ పెట్రోల్ వంట గ్యాస్ ధరలను తగ్గించాలి



**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆందోళన**

**ఖమ్మం ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**

పెంచిన డీజిల్ పెట్రోల్ వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని నిరసిస్తూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆందోళన చేపట్టింది. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం నగరం సరిత క్లినిక్ సెంటర్ లో గ్యాస్ పొయ్యిని రోడ్డు మీద పెట్టి నిరసన వ్యక్తం చేస్తూ అధిక ధరలకు అంతే లేదు ఏలేటోనికి బుద్ధి లేదు పెంచిన వంట గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలు తగ్గించాలని పెద్ద ఎత్తున నినదించారు .ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు మాట్లాడుతూ.. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గత 11 సంవత్సరాల నుండి విపరీతంగా ధరలను పెంచుతూ తన పాలన కొనసాగిస్తుందని మతోన్మాదం చాటున ఏం చేసినా చెల్లుబాటు అయిద్ది అనే రీతిలో వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు ప్రపంచ వ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గిపోతున్నప్పటికీ భారతదేశంలో మాత్రం మోడీ ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలను పెంచి పేద మధ్యతరగతి ప్రజలపై బారాల మోపుతోందని బిజెపి కార్పొరేటర్ కంపెనీలతో కుమ్మక్కై ధరలు పెంచుతుందని అన్నారు వంట గ్యాస్ కి 50 రూపాయలు చొప్పున పెంచింది రాష్ట్రంలో సామాన్య వినియోగదారులు నెలకు కోటి వరకు సిలిండర్లు కొనుగోలు చేస్తున్నారు దీంతో వారిపై ప్రత్యక్షంగా పరోక్షంగా నెలకు 50 కోట్లు పైన భారం పడుతుంది సంవత్సరానికి 600 కోట్ల రూపాయలు ప్రజలపై భారం వేస్తున్నారని ఆరోపించారు పెట్రోల్ డీజిల్ ధరలు కూడా ప్రతి నెల పెంచుతూ పోతుందని బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం నేడు ఏది చేసినా ప్రజల కోసమే అనే భ్రమలు కల్పిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని బిజెపి అసలు రంగు తెలుసుకొని అన్ని వర్గాల ప్రజలుఉద్యమించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు జిల్లా నాయకులు ఎం గిరి మోహన్ రావు పరకాల లక్ష్మక్క పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి మస్తాన్ సంపత్ భాను గాంధీ పాల్గొన్నారు

## ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మందడపు నరసింహారావును పరామర్శించిన మాజీ మంత్రి



*రఘునాథపాలెం ఏప్రిల్ 9 ప్రభాత వార్త*

ఖమ్మం మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మందడపు నరసింహారావు ఇటీవల మోకాలు చికిత్స ఆపరేషన్ చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మం వీడియోస్ కాలనీ నందు వారిఇంటికి వెళ్ళి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, సిరిపురపు సుదర్శన్, భూక్య లక్ష్మణ్ నాయక్, భూక్య రాము, అజయ్, విజయ్, చిరంజీవి పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. ఏప్రిల్ 09 ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్షీ ౖనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్షి ౖ చెంచులక్షి ౖ సమేత శ్రీ లక్షి ౖనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు .స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల

# తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక ఆడపిల్ల

**-ప్రేమానురాగాలకు ప్రతీకైన అమ్మాయి పుట్టడం అదృష్టం -అమ్మాయిలను బాగా చదివించాలి**

**-సన్నబియ్యం లబ్ధిదారులైన అమ్మాయి తల్లిదండ్రులతో కలిసి భోజనం**

**- ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి, స్వీట్ బాక్స్ అందించిన కలెక్టర్**

*ఖమ్మం, ఏప్రిల్ 09, ప్రభాత వార్త*

:ప్రేమానురాగాలకు ప్రతీకైన ఆడపిల్ల పుట్టడం తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మా పాప మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా ఖమ్మం పట్టణం సారధి నగర్ లోని మోనిక సురేష్ దంపతులకు 2025,





మార్చి 1న ఆడపిల్ల జన్మించిందని, ఈ సందర్భంగా బుధవారం ఈ కుటుంబానికి జిల్లా కలెక్టర్ స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, బట్టలు, సర్టిఫికెట్ అందించి తల్లిదండ్రులను, అత్త మామలు ఆరూరి మంగమ్మ, ఆరూరి నరసింహాలను శాలువాలతో సత్కరించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ.. తల్లిదండ్రు లకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక ఆడపిల్ల అని, ఆడపిల్ల పుడితే భారంగా భావించకుండా అదృష్టంగా భావించి అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి సొంత ఆదాయ వనరులు సంపాదించుకున్న తర్వాత మాత్రమే పెళ్ళి గురించి ఆలోచించాలని, ఆడపిల్లల భావాలకు గౌరవం ఇవ్వాలని తెలిపారు.

ఇంటిలో అమ్మాయిలు ఉంటే ఇల్లు కళ కళ లాడుతుందని, ప్రతి ఆడపిల్లను ఉన్నత చదువులు చదివించాలని, కుటుంబానికి గొప్ప పేరు తీసుకుని వస్తుందని అన్నారు. మోనిక సురేష్ దంపతుల కోరిక మేరకు పెద్ద పాప రితికకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అక్షరాభ్యాసం గావించారు.

అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి సన్న బియ్యం అందిన వివరాలు తెలుసుకుని, కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. రామ్ గోపాల్ రెడ్డి, ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ రవి కుమార్, సిడీపీఓ వీరభద్రమ్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రైతులకు ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేయాలి

**- షరతులు లేకుండా రైతులకు రూ.2 లక్షల బ్యాంకు రుణాలను మాఫీ చేయాలి**

**- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా**



**కొత్తగూడెం, ఏప్రిల్ 9 – ప్రభాతవార్త:**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రైతులకు ప్రత్యేకంగా బడ్జెట్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ముత్యాల విశ్వనాథం డిమాండ్ చేశారు. ఏఐకేఎస్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుధవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుల రైతు వ్యతిరేక విధానాల వలన వ్యవసాయ రంగం దెబ్బతిని సంక్షోభంలో ఉందని ఆరోపించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులు అనుకూలంగా మూడు నల్ల చట్టాలు తీసుకొచ్చి దొడ్డి దారిన అమలు చేయడా నికి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. వ్యవసాయ రంగం దెబ్బతింటే అన్ని రంగాలు మీద నష్టాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వాలు గమనించి స్వామినాథన్ సిఫార్సులు తక్షణమే అమలు చేసి రైతాంగ వ్యవసాయ రంగాన్ని కాపాడాలని కోరారు. వ్యవసాయ రంగం బలంగా ఉంటేనే అన్ని రంగాలు బాగా ఉంటాయని తెలిపారు. పంటలు మద్దతు గ్యారెంటీ చట్టం అమలు చేస్తే తప్ప వ్యవసాయంలో రైతు నిలబడగలుగుతాడని పేర్కొన్నారు. మిర్చి కింటాకు 25 వేల రూపాయల ధర చెల్లించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, పత్తికి కింటాకు 16 వేల రూపాయలు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా శక్తివంతమైన ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు రుణమాఫీ రైతు భరోసా ఇస్తామని రైతులకు ఇచ్చిన హామీని సంపూర్ణంగా అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సాగునీరు ప్రాజెక్ట్ ప్రాధాన్యత కల్పించి పంటలకు సాగునీరు అందించే విధంగా పాలకులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో వ్యవసాయ యంత్రాలకు సబ్సిడీ ఇచ్చి రైతులకు ఇచ్చేవారని గత పదిహేళ్లుగా టిఆర్ఎస్ ప్రభుత్వం సబ్సిడీని ఎత్తివేసిందని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే వ్యవసాయ యంత్రాలకు సబ్సిడీ ఇచ్చి రైతులకు యంత్రాలను అందించాలని కోరారు. అనాదిగా పోడు సాగు చేసుకుంటున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు ఇవ్వాల్సిందేనని, ఫారెస్ట్ అధికారులు కవ్వింపు చర్యలకు పాల్పడద్దని, రైతులు పోడు సాగుదారులు పట్ల గత ప్రభుత్వం వ్యవహరించిన విధంగానే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తే పోరాటాలు చేయక తప్పదని హెచ్చరించారు. జిల్లా అధ్యక్షుడు చంద్ర నరేంద్రే కుమార్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో రైతు సంఘం జిల్లా నాయకులు కల్లూరి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, నలిగంటి శ్రీనివాస్, నారాటి రమేష్, సవవట్ రవి, విజయలక్ష్మి, సుబ్బారెడ్డి, సీతారాం రెడ్డి, కుమారి హనుమంతరావు, గిరి, గుగులోత్ రామచందర్, భూక్య దసురు, గుండుపిన్ను వెంకటేశ్వర్లు, ఇమ్మానుయేల్, లక్ష్మీపతి, నునావత్ గోవింద్, బండి నాగేశ్వరరావు, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలి

**- సీఎండీని కలిసిన జేఏసీ నాయకులు**

**కొత్తగూడెం, ఏప్రిల్ 9 – ప్రభాతవార్త:**



సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలని సింగరేణి సి ఎం.డి బలరాం నాయక్‌ను సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జె. ఎ. సి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు టీజేఎస్ నాయకులు మరియు ఎం. ఎల్. సి కోదండరాం, కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ సహకారంతో వారి సమక్షంలో హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో సిఎండి ని జె. ఎ. సి ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం అందజేసి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు, ఇతర సమస్యలపై చర్చించింది. ఈ సందర్భంగా కోదండరాం మరియు జనక్ ప్రసాదు గార్లు సింగరేణిలో కంటాక్ట్ కార్మికులకు గత అనేక సంవత్సరాలుగా అన్యాయం జరుగుతుందని అన్యాయాన్ని సరిచేయాలని వారి వేతనాలను పెంచేందుకు , వైద్య సదుపాయం సెలవులు , క్యాంటిన్, తదితర చట్టబద్ధ సౌకర్యాలను అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సి ఎం.డీని కోరారు. దీనిపై మాట్లాడుతూ సింగరేణిలో కంటాక్ట్ కార్మికులు శ్రమ ఉన్నదని వారి జీతాలను పెంచడానికి సింగరేణి యాజమాన్యం కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రస్తుతం జి. ఒ ప్రకారం వేతనాన్ని చెల్లిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం నూతన జి.ఒ ఇచ్చిన వెంటనే దానిని అమలు చేస్తామని అన్నారు. ఇ.ఎస్.ఐ అమలుకు డబ్బులు చెల్లించామని త్వరలోనే ఇఎస్ఐ సౌకర్యాన్ని కాంట్రాక్ట్ కార్మికులకు ప్రారంభిస్తామని , క్యాంటిన్ సౌకర్యం పండగ సెలవులు తదితర చట్టపరమైన సౌకర్యాలను అమలుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సింగరేణి కంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ప్రతినిధి బృందంలో సింగరేణి కంటాక్ట్ కార్మికుల సంఘం (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు, కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రసూరి శంకర్, సింగరేణి ప్రగతిశీల కాంట్రాక్ట్ కార్మిక సంఘం (టి యు సి ఐ) రాష్ట్ర నాయకులు ఆర్. మధుసూదన్ రెడ్డి, టిజెఎస్ నాయకులు వి.బాబు, మల్లెల రామనాథం తదితరులు ఉన్నారు.


# మిషన్ భగీరథ పైప్‌లీకై నీరు వృధా

**- నెలలు తరబడి వృధాగా పోతున్న నీరు**

**- పట్టించుకోని అధికారులు, పాలకులు**

**- వేసవి కాలంలో త్రాగునీరు సరిపోక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే..నెలలు తరబడి మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకై నీరు వృధాగా పోతుంది.**

**వైరా,ఏప్రిల్09,ప్రభాతవార్త:**



ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ రాజశేఖర్‌నగర్ సమీపంలో అనేక చోట్ల మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకై నెలలు తరబడి వృధాగా నీరు పోతున్న అధికారులకు మాత్రం ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ప్రజలకు ఇంటింటికి త్రాగునీరు అందించేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాది రూపాయల ఖర్చుతో తీసుకొచ్చిన మిషన్ భగీరథ పథకంపై అధికారుల పర్యవేక్షణ కరువైందని ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. వేసవి కాలంలో నీరు వృధా చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పైప్‌లైన్‌కు మరమ్మత్తులు చేసి నీటి వృధాను అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# స్కావెంజర్ లాల్‌బీ వైద్యం కోసం టిపిటిఎఫ్ రూ.15,500లు వితరణ

**నేలకొండపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సింగారెడ్డిపాలెం స్కావెంజర్ లాల్‌బీకి ఆపరేషన్‌కు అయ్యే వైద్య ఖర్చులకు గాను నేలకొండపల్లి మండల టిపిటిఎఫ్ కమిటి తరుపున రూ.15,500లు వితరణగా అందచేసారు. ఈ నగదు మొత్తాన్ని బుధవారం సింగారెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాల నందు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఖమ్మం లోని ఒక హస్పిటల్ చికిత్స పొందుతున్న లాలాబీకి వైద్యం చేయాల్సిన ఖర్చులను భర్త ఖాదర్‌కు నేలకొండపల్లి ఎంఇవో బి.చలపతిరావు చేతుల మీదుగా అందచేసారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు,నేలకొండపల్లి మండల టిపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి రామారావు, సంఘం నాయకులు గోవిందరావు, భాగ్యలక్ష్మీ, నాగేశ్వరరావు, బీనా, వీరబాబు, సుజాత, సింగారెడ్డిపాలెం ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు ఫణికుమారి పాల్గొన్నారు.

# నవమి సందర్భంగా ప్రత్యేక శిబిరాలు

**కొత్తగూడెం, ఏప్రిల్ 9 – ప్రభాతవార్త:**



శ్రీరామనవమిని పురస్కరించుకొని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఈ నెల 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు శిబిరాలు నిర్వహించినట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్ తెలిపారు. భద్రాచలంలో, కొత్తగూడెంలలో 5వ తేదీన 3293 మంది భక్తులకు, 6వ తేదీన 5834 మంది భక్తులకు, 7వ తేదీన 3262 మంది భక్తులకు, పర్ణశాలలో 2400 మంది కలిపి మొత్తం 14789 మంది భక్తులకు వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరాలను వైద్యాధికారులు బాలాజీ నాయక్, జయలక్ష్మి, చైతన్య, మధువరణ్‌లు పర్యవేక్షించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన బిజెపి నాయకులు

**కల్లూరు, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:**



కల్లూరు మండలం పేరువంచ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, కల్లూరు మండలం అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ లు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి కేంద్ర ప్రభుత్వం అందించే గన్ని బ్యాగులు అందరికీ అందుతున్నాయా లేదా, మిల్లర్ల నుంచి రైతులకు ఎదురయ్యే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంగళవారం రాత్రి వచ్చిన గాలి దుమారం, అకాల వర్షం వల్ల ధాన్యం తడిచాయ అని రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు చెప్పిన సమస్యలు విని జిల్లా కలెక్టర్ తో మీ సమస్యలపై మాట్లాడుతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఆనందగి నరసింహారావు, ఎస్సీ మోర్చా నాయకులు కల్లేపల్లి భీమరాజు, కల్లూరు మండల ప్రధాన కార్యదర్శులు మండవ వెంకటరామిరెడ్డి, గుండపునేని అనిల్ కుమార్, నాగేశ్వరరావు, ఇతర బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్.ఎస్.యు.ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్**

**చుంచుపల్లి, ఏప్రిల్ 9 – ప్రభాతవార్త:**

ఎన్.ఎస్.యు.ఐ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్‌లో విద్యార్థిని విద్యార్థులందరి సమక్షంలో భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎలాంటి పక్షపాతం లేకుండా విద్యార్థులు అందరి పక్షాన పోరాడిన చరిత్ర ఎన్.ఎస్.యు.ఐ కి ఉందని తెలియజేశారు, అంతేకాకుండా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కీలకం చేయడంలో కూడా విద్యార్థులందరూ పోరాడిన స్ఫూర్తి ఎన్నటికి మరువలేనిదని గుర్తుచేశారు. నేడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో విద్యార్థులకు మరియు ప్రభుత్వానికి మధ్య వారిదిగా ఉంటూ విద్యార్థుల పక్షాన విద్యార్థులకు రావాల్సి నటువంటి హామీలను నెరవేర్చడంలో ఎన్.ఎస్.యు.ఐ కీలకంగా వ్యవహరిస్తుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ నాయకులు లావుడియా గౌతం, కాటి సందీప్, మోక తేజస్ కృష్ణ, కాటి సంతోష్, షేక్ షాను, తరుణ్ సింగ్, యువజన కాంగ్రెస్ కొత్తగూడెం నియోజకవర్గ ఉపాధ్యక్షులు జినుగు అరుణ్, కొత్తగూడెం పట్టణ ఉపాధ్యక్షులు ఉర్సు శివ తదితరులు పాల్గొన్నారు.

